# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 12, నవంబర్ 2024 16 పేజీలు


## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి పొన్నం



కోడె మొక్కులు చెల్లించుకున్న మంత్రి

స్వామివారికి ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర బీసీ, సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దంపతులు దర్శించుకున్నారు.

2లో...

# అంతా గోప్యమే

పౌరసరఫరాల శాఖలో అంతులేని అవినీతి జరుగుతుందా ..?

ఎఫ్‌సీఐ నిబంధనలకు తిలోధకాలు

నాటి కోవిడ్ -19 సడలింపులే నేటికి కొనసాగింపు

గోను సంచుల్లో దాగి ఉన్న అవినీతి ఎంత..?


కొత్త సంచుల పేరుతో బిల్లులు..

థర్డ్‌గ్రేడ్ సంచులు సరఫరా



కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వ సహకారంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పౌరసరఫరాల శాఖ విధివిధానాల్లో అడుగడుగునా అవినీతిలో కూరుకుపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నిరుపేదకు తిండి గింజలు అందించాలనే ధ్యేయంతో పౌరసరఫరాల శాఖను ఏర్పాటు చేసి ఆ శాఖ ద్వారా చౌకదుకాణాలకు నిత్యావసర వస్తువులు సరఫరా చేస్తుంది. అంతేకాకుండా ఆశ్రమ పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్‌లకు, ప్రభుత్వ పాఠశాలలకు వివిధ పథకాల కింద బియ్యం సరఫరా చేస్తుంది. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేలకోట్ల నిధులను కేటాయిస్తూ రైతు పండించే ప్రతి వడ్ల గింజను మద్దతు ధర ప్రకటించి సొసైటీలు, మార్కెట్‌కమిటీలు, వెలుగు సమాఖ్యలు, జీసీసీ వంటి సంస్థల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రబీ, ఖరీఫ్ సీజన్‌లలో ధాన్యం కొనుగోలు చేస్తుంది.

2లో..



జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

2లో...

## ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం రోజున జగిత్యాల పట్టణంలో హౌసింగ్ బోర్డు, రవీంద్రనాథ్ ఠాగూర్, కాలనీలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.



2 లో..

ఘటన స్థలం వద్ద ఆగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హాస్పిటల్ ఖర్చు మొత్తం భరిస్తామని సంజయ్ హామీ

# చావు నోట్లోకి వెళ్లి బయటపడ్డ మహిళ

కరీంనగర్, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు చావు నోట్లోకి వెళ్లి దివ్యశ్రీ అనే మహిళా ప్రాణాలతో బయటపడింది. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామ శివారులో కరీంనగర్ - వరంగల్ రహదారిపై దివ్యశ్రీ ద్విచక్ర వాహనంపై నుండి ప్రమాదవశాత్తు కిందపడడంతో ఆమె వెంట్రుకలు లారీ టైర్ కింద ఇరుకున్నాయి. మానకొండూరు మండలం కెల్లెడ గ్రామానికి చెందిన దివ్యశ్రీ, భర్త ఇద్దరు పిల్లలతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో సింగపూర్ శివారు వద్ద ద్విచక్ర వాహనం నుంచి ఆమె కిందపడింది. దీంతో వెనుక నుంచి వస్తున్న లారీ టైర్ కింద ఆమె తల వెంట్రుకలు ఇరుక్కొని కొద్దిదూరం వెళ్లింది. స్థానికులు కేకలు వేయడంతో గమనించిన డ్రైవర్ లారీని ఆపి చూడటంతో విషయం అతనికి తెలిసింది.

## పెద్దపల్లి మండలంలో విస్తృతంగా కలెక్టర్ పర్యటన



2లో...

పకడ్బందీగా ఇంటింటి సర్వే వివరాలను సేకరించాలి

ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. మండలంలోని కాపులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, కాసులపల్లి, పాలితం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు.

# అంతా గోప్యమే

మొదటి పేజి తరువాయి...

ఇట్టి కొనుగోలు చేసిన ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రైస్ మిల్లర్ల వారీగా అర్హతలను బట్టి ధాన్యం కేటాయిస్తారు. ఇట్టి ధాన్యాన్ని మర ఆడి క్వింటా ధాన్యానికి 67 కేజీల బియ్యం ఎఫ్‌సీఐ, సీఎంఆర్ సెంటర్‌లకు పౌరసరఫరాల నిబంధనల ప్రకారం అప్పజెప్పుతారు. అయితే రైతుల వద్ద నుంచి నేరుగా పౌరసరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నుండి మొదలై రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు, బియ్యం ఎఫ్‌సీఐకు అప్పజెప్పే వరకు అడుగడుగునా ముడుపుల వ్యవహారం చోటుచేసుకుంటాయన్నది బహిరంగ ఆరోపణలు.

**అంతులేని అవినీతి...** గత నాలుగు సంవత్సరాల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చిత్రవిచిత్ర సంఘటనలు చోటుచేసుకుని అనేక రైస్ మిల్లులు, అధికారులపై కేసులు నమోదు అయిన సంఘటనలు కోకొళ్ళలు. అసలు పంటకు పనికి రాని భూములలో వరి పండించామని, అట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మినట్లు అవి రైస్ మిల్లులకు తరలించినట్లు రికార్డుల్లో చూపించి ప్రభుత్వ సొమ్ము దోచేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇది చాలవన్నట్లు జిల్లాపౌరసరఫరాల కార్యాలయాల్లో కొంత తరం అవినీతికి తెర లేపిన సంఘటనలు అటు రాజకీయ నాయకులను, ఇటు ఉన్నత స్థాయి అధికారులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ శాఖలో ఈ తరహాలో "అంతులేని అవినీతి" జరుగుతుందా అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే ... ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని గోనె సంచుల ద్వారా బస్తాకు 65 కేజీల చొప్పున ధాన్యం నింపి జిల్లా పౌరసరఫరాల శాఖ కేటాయించిన రైస్‌మిల్లులకు ఎలాట్మెంట్ ప్రకారం తరలించడం జరుగుతుంది. అయితే ఇట్టి ధాన్యాన్ని తరలించడానికి వాడే గోనె సంచుల కొనుగోలులో అంతులేని అవినీతి జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నాటి కోవిడ్ -19 సడలింపులే నేటికి కొనసాగింపు ...** 2019వ సంవత్సరంలో కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని భయాందోళనకు గురి చేస్తూ మనిషి బ్రతుకు జీవుడా అనే స్థాయికి దిగజార్చింది. అట్టి పరిస్థితుల్లో భారత దేశవ్యాప్తంగా అనేక పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు కుదేలయ్యి మూతబడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అటువంటి సమయంలో పౌరసరఫరాల శాఖను నిత్యం అవసరం అయ్యే కోట్లాది గోను సంచులు కొరత విపరీతంగా ఏర్పడింది. ఈ పరిస్థితులు గమనించిన కేంద్ర ప్రభుత్వం నిబంధనలను సడలిస్తూ తాత్కాలికంగా కొన్ని ఉత్తర్వులను జారీ చేసింది. అందులో ఒక భాగమైన ఖాళీ సంచుల కొనుగోలు ఒకటి. ఈ నిబంధనను ఆసరా తీసుకుని తెలంగాణలోని వివిద జిల్లాల పౌరసరఫరాల శాఖ మేనేజర్‌లు అవినీతికి తెర లేపారు. కొత్త సంచిలో తయారీ అందుబాటులో లేకపోవడం వలన స్థానికంగా దొరికే చౌకదుకాణాల్లోను, పాత సంచుల వ్యాపారస్తుల వద్ద కొనుగోలు చేసి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యంను రైస్ మిల్లులకు తరలించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒకానొక సమయంలో పాత సంచులు కూడా సరిపోక ప్లాస్టిక్ సంచులను సైతం ఉపయోగించారు. ఇదిలా ఉండగా .. కోవిడ్ అనంతరం కూడా అదే పాత సంచులను నేటికి కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేస్తూ కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**గోనె సంచుల్లో దాగి ఉన్న అవినీతి ఎంత ..?**

ఇటు ప్రజాప్రతినిధులు, అటు ప్రభుత్వ ఉన్నతాధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తామని, ప్రజలకు ఇచ్చే రేషన్‌బియ్యంలో నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని, అనునిత్యం ఉద్ఘాటిస్తూనే ఉంటారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఒక గోనె సంచికి సుమారు రూ.70లు కేటాయిస్తుంది. కరీంనగర్ జిల్లాలో 164 రైస్ మిల్లులు పౌరసరఫరాల శాఖ అనుమతితో ధాన్యం దిగుమతి చేసుకుంటుంది. అయితే కరీంనగర్ జిల్లాలో 2022, 23 ఖరీఫ్ సీజన్‌కు గాను సుమారు ఆరు లక్షల గోనె సంచిలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేసినట్లు సమాచారం. ఇట్టి సరఫరా చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి అతి తక్కువ శాతం మాత్రమే కొత్త సంచులను కేటాయిస్తూ అధిక మొత్తంలో సెకండ్, థర్డ్, ఫోర్త్ గ్రేడ్ సంచులను ఆంధ్రా, తుని, విశాఖపట్నం, కాకినాడ , మహారాష్ట్రవంటి ప్రాంతాల నుండి తక్కువ మొత్తంలో కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నారని విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇంతకన్నా ఘోరమైన విషయం ఏమిటంటే ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు బియ్యం పట్టి అదే ఖాళీ సంచిని తిరగదీసి అందులో నింపి సంబంధిత రైస్ మిల్లర్ వివరాలను లేబుల్ ద్వారా ప్రింట్ చేసి ఎఫ్‌సీఐకు పంపిస్తున్నారు. ఒక్క 2022, 23 ఖరీఫ్‌నసీజన్‌లో కరీంనగర్ జిల్లా నుండి సుమారు నాలుగు లక్షల గోనె సంచులు ద్వారా బియ్యం పట్టి ఎఫ్‌సీఐకు అప్పజెప్పినట్లు సమాచారం. ఈ విధంగా సరఫరా చేస్తే బియ్యం బస్తాలు గోడౌన్‌లో దిగుమతి, ఎగుమతి చేసినప్పుడు పగిలిపోతున్నాయి. ఇటువంటి పాత సంచులలో బియ్యం సరఫరా చేయడం ఎఫ్‌సీఐ నిబంధనలకు పూర్తి విరుద్ధమైన అధికారుల ముడుపుల ముందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా దాసోహం అవుతున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత నాలుగు సంవత్సరాల నుంచి చౌకదుకాణాలకు వస్తున్న బియ్యం సంచులను పరిశీలిస్తే గోనె సంచులలో ఎన్ని కోట్ల అవినీతి దాగి ఉందో అర్ధమవుతుందని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. సుమారు ఒక్క కరీంనగర్ జిల్లాలోనే సుమారు 4లక్షల ఖాళీ గోనె సంచులు కొనుగోలు చేస్తున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ఇదే అదునుగా చూసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అరకొర కొత్త సంచులను సైతం మార్చి పాత సంచులను వాడుతున్నారని కొనుగోలు కేంద్ర నిర్వహకులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి.




## విద్యార్థులకు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు

**మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఏర్పాటు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు, చిన్న ముల్కనూర్‌లో గల మోడల్ స్కూల్ విద్యార్థులకు వేర్వేరుగా సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశ్యించి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ తల్లిదండ్రులను సైతం సైబర్ నేరాలకు మోసపోనివ్వకుండా తగిన జాగ్రత్తలు తెలియ పరచాలని, చెడు వ్యసనాలు, అలవాట్లకు బానిసలు కావద్దని, బాలల హక్కులు–విధులు, ర్యాగింగ్ నిషేద చట్టం, మోటార్ వెహికిల్, జనన మరణాల, వివాహాల చట్టంతో బాటు ఇతర ముఖ్యమైన వివిధ చట్టాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బండి రాజేష్, న్యాయవాది తణుకు మహేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్ కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న మంత్రి పొన్నం

మొదటి పేజి తరువాయి...

ముందుగా ఆలయాన్ని దర్శించేందుకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దంపతులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఆలయ నిర్వహకులు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దంపతులు కోడె మొక్కులను చెల్లించుకున్నారు. తదనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల తర్వాత మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు అద్దాల మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు.

## చావు నోట్లోకి వెళ్లి బయటపడ్డ మహిళ

మొదటి పేజి తరువాయి...

ఈ క్రమంలో సింగపూర్ శివారు వద్ద ద్విచక్ర వాహనం నుంచి ఆమె కిందపడింది. దీంతో వెనుక నుంచి వస్తున్న లారీ టైర్ కింద ఆమె తల వెంట్రుకలు ఇరుక్కొని కొద్దిదూరం వెళ్లింది. స్థానికులు కేకలు వేయడంతో గమనించిన డ్రైవర్ లారీని ఆపి చూడటంతో విషయం అతనికి తెలిసింది. ఇదే సమయంలో అటుగా ములుగు వెళ్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగి దివ్యశ్రీకి ధైర్యం చెప్పాడు. బండి సంజయ్ సూచన మేరకు మహిళ జుట్టును కత్తిరించి ఆమెను ప్రాణాలతో స్థానికులు కాపాడారు. ప్రమాదానికి గురైన తల్లిని చూసి చూసిన పిల్లలు బోరున విలపించడం స్థానికులను కంటతడి పెట్టించింది. గాయపడిన దివ్యశ్రీ నీ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ దివ్యశ్రీ హాస్పిటల్ ఖర్చును తానే చెల్లిస్తానని ఆమె కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. వైద్యులకు మంచి వైద్యం అందించాలని కోరారు. మహిళా ప్రాణాలతో బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.





# ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్





మొదటి పేజి తరువాయి...

ఈ సంరద్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే ప్రశ్న పత్రాన్ని వివరాలను నమోదు చేశారు. అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్‌ను తీసుకొని కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఇంటిలోని మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాదానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని ఈడేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిఆర్డీవో, రఘువరన్, తహశీల్దార్, ఎంపిడివో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మండలంలో విస్తృతంగా కలెక్టర్ పర్యటన

మొదటి పేజి తరువాయి...

ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. మండలంలోని కాపులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, కాసులపల్లి, పాలితం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే జిల్లాలో కుటుంబాల వివరాలను పకడ్బందీగా సేకరించాలని అన్నారు. ప్రతి రోజు 15 కుటుంబాల వివరాలు సేకరించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్దకు వచ్చిన ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ల ద్వారా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి ఎం.శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు అహ్మద్ బాషా, లక్ష్మణ్‌బాబు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.



# ఉమ్మడి వెల్గటూర్,ఎండపల్లి మండలాల పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ

**- నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్,విజిబుల్ పోలీసింగ్‌లు నిర్వహించాలి**

**- జగిత్యాల డిఎస్‌పి డి. రఘుచందర్**

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్,ఎండపల్లి పోలీస్‌స్టేషన్‌లోని స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్,ఇతర రికార్డ్స్ పరిశీలించడం జరిగింది.

పోలీస్ స్టేషన్‌లో ఎక్కువగా నమోదయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అదే విధంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్‌స్టేషన్ నిర్వహణ,పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్,ఫంక్షనల్ వర్టీకాల్స్ గుర్తించి కోర్ట్ డ్యూటీ,రిసెప్షన్, బిసి/పెట్రోల్ మొబైల్,టెక్ టీమ్స్ పనితీరు గురించి స్టేషన్‌లోని సిబ్బందితో మాట్లాడి,వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురా వాలన్నారు.సైబర్‌నేరాల విషయంలో ప్రభుత్వం,పోలీస్ వారు చేస్తున్న సూచనలను పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ,మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు.పోలీసుల అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు.నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్,విజిబుల్ పోలీసింగ్‌లు నిర్వహించాలన్నారు.లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నేర నియంత్రణలో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు అనుగుణంగా ప్రజలకు వాఇ ద్వారా కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించాలన్నారు.భూ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని ఆదేశిస్తూ కోర్టుల ద్వారా సమస్యలను పరిష్కారం చేసుకునే విధంగా ప్రజలకు సూచించాలన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ ఎ.రామ్‌నర్సింహారెడ్డి,వెల్గటూర్ ఎస్సై ఆర్.ఉమాసాగర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురిలో చోరీ

**- నగలు,నగదు అపహరణ**

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలం అంబేద్కర్ చౌరస్తా సమీపాన గల ఎలిగేటి లక్ష్మణ్ ఇంట్లోకి ఆదివారం రాత్రి వేళలో గుర్తు తెలియని దుండగులు చొరబడి నగలు,నగదు ఎత్తుకెళ్లారు.బాధితుడి తెలిపిన ప్రకారం తాళం వేసి ఉన్న తమ ఇంటికి రాత్రి వేళలో గుర్తు తెలియని దుండగులు తాళం పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డార.బీరువాలో ఉన్న 6 తులాల బంగారు ఆభరణాలు,40 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.20 వేల నగదును ఎత్తుకెళ్లారు.ఇట్టి విషయమై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై మహేష్ తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

గంభీరావుపేట ప్రభాతవార్త :

ప్రమాదంలో తీవ్ర గాయాలయి చికిత్స పొందుతూ ఒక వ్యక్తి సోమవారం రాత్రి మృతి చెందాడు. గంభీరావుపేట మండలం సముద్రంగాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై నడిచి వెళుతుండగా స్విఫ్ట్ కారు వెనుక నుండి వచ్చి వ్యక్తిని ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన వ్యక్తి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. అతని వయస్సు 30 నుండి 35 సంవత్సరాలు ఉండి అతను హిందీ భాష మాట్లాడుతాడని తెలిసినట్లు ఎస్సై వివరించారు. అతని వివరాలు తెలిస్తే స్థానిక పోలీసు స్టేషన్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## భీమ్ ఆర్మీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు వొదిరాల అభిలాష్

తిమ్మాపూర్, నవంబర్ 11. ప్రభాత వార్త :



భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ఆదేశాల మేరకు భీమ్ ఆర్మీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులుగా తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామానికి చెందిన వొదిరాల అభిలాష్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఉ ప్పులేటి నరేష్, రాష్ట్ర కార్యదర్శి ఎలగందుల అనిల్, కరీంనగర్ జిల్లా ఇంచార్జి ఎల్కతుర్తి గణేష్ సంయుక్తంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు

## ఈనెల 16న మండల స్థాయి క్రీడా పోటీలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ని బాలుర ప్రభుత్వ హై స్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 16, 17 తేదీలలో ఈషా గ్రామోత్సవం పేరిట ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీ నిర్వహించనున్నట్లు ఈషా వాలంటీర్లు గూడూరి మమత, నాగరాజు, శ్రావణ్, సుచరిత్ సోమవారం ప్రకటన ద్వారా తెలిపారు. ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొనే ఆసక్తిగల క్రీడాకారులు తమ యొక్క పేరును ఫోన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా, సెల్ ఫోన్ నెంబర్లుకు (7095890086, 9959645828) ఫోన్ చేయవలసిందిగా కోరారు. ఈ క్రీడాలు కేవలం గ్రామీణ ప్రాంతంలోని మహిళలు, పురుషులకు మాత్రమే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే వారి క్రీడాలను వెలికి తీసేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, పి ఈ టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# లతను చిత్రహింసలు పెట్టి చంపిన దోషులను కఠినంగా శిక్షించాలి

**-ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ డిమాండ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

చిత్రహింసలు పెట్టి గొంతు నులిమి చంపి బాత్‌రూమ్‌లో ఉరివేసుకొని చనిపోయినట్లు చిత్రీకరించిన చందా లత దారుణ హత్యకు కారణమైన చందా నాగరాజును అత్త చందా సత్తవ్వను,మామ చందా వెంకటిలను కఠినంగా శిక్షించాలని ఐద్వా జగిత్యాల జిల్లా,ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ డిమాండ్ చేశారు.జగ్దల్ పూర్ జైల్లో ఖైదీగా ఉన్న జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం కూతురు చందా లతను నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం రేవోజిపేట్‌లో గత 5 రోజుల క్రితం అత్తింటి వారు చిత్రహింసలు పెట్టి చంపారని ఆరోపించారు.ఈ దారుణ హత్య పట్ల అనేక అనుమాలను వ్యక్తమవుతున్నాయని విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.సోమవారం జగిత్యాలలో పద్మ విలేకరులతో మాట్లాడుతూ రోజురోజుకు వరకట్న వేధింపులకు బలవుతున్న మహిళలకు చట్టబద్ధమైన భద్రత లేదని దాంతో మహిళలు వివిధ రూపాల్లో వివక్ష,హింసకు,వేధింపులకు గురి అవుతున్నారని విమర్శించారు.మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని పద్మ డిమాండ్ చేశారు.

# సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రభాత వార్త ఎలిగేడు



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2004 2005 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం రాత్రి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని సంతోషంగా నిర్వహించుకున్నారు 20 సంవత్సరాల తర్వాత ఒకే పాఠశాలలో చదివి ఎవరి వృత్తుల్లో వారు స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలిసి తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు తమకు విద్యాబుద్ధులు నేర్పించి తమ ఉన్నతికి కారణమైన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి వారి శేష జీవితంపై పూర్వ విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అర్చన పెళ్లి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు నరసయ్య చంద్రయ్య సుదర్శన్ సత్యనారాయణ ఆగయ్య షకీల్ అహ్మద్ మంజుల తో పాటు పూర్వ విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## ప్రజా దర్బార్ కార్యక్రమం రద్దు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే జగిత్యాల పట్టణంలో చేపడుతున్న దృష్ట్యా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చేపట్టు ప్రజా దర్బార్ కార్యాక్రమం రద్దు చేయడమైందని జగిత్యాల మున్సిపల్ కమీషనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## కారును ఢీకొట్టిన ట్రాక్టర్... ఇద్దరికి గాయాలు

**- ఆసుపత్రికి తరలింపు**

**- ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు**

**- ఎస్ఐ వీరభద్ర రావు**

కమలాపూర్, ప్రభాత వార్త:

కారును ట్రాక్టర్ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా వారిని ఆసుపత్రి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వీరభద్ర రావు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.... కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల ప్రభాకర్ రెడ్డి తన భార్య భాగ్యలక్ష్మితో కలిసి రెనాల్డ్ క్విడ్ కారులో శంభునిపల్లి నుండి కమలాపూర్ వైపుకు ఆదివారం ఉదయం వెళ్తుండగా కానిపర్తి గ్రామ శివారులో ఓవర్ లోడ్ తో ఉన్న గడ్డి కట్టలతో ఎదురుగా అజాగ్రత్తగా అధిక వేగంతో వచ్చి కారును ఢీకొట్టింది. కారులో ఉన్న ప్రభాకర్ రెడ్డి, భాగ్యలక్ష్మి లకు తీవ్ర గాయాలు కాగా ప్రభాకర్ రెడ్డి తన అల్లుడు చింతకుంట్ల దేవేందర్ రెడ్డి కి ఫోన్ చేయగా తను వెంటనే కమలాపూర్ కు చెందిన పబ్బు సతీష్ కు ఫోన్ ద్వారా విషయం తెలుపగానే తను సంఘటన స్థలానికి వెళ్ళి 108 ద్వారా ఇద్దరిని ఆసుపత్రికి పంపించారు. కాగా ప్రభాకర్ రెడ్డి అల్లుడు, రేగొండ మండలం దుంపిళ్ళపల్లి నివాసి, చింతకుంట దేవేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. నిర్లక్ష్యంగా ట్రాక్టర్ వాహనం నడిపి నా బంధువులకు హాని కలిగించిన ట్రాక్టర్ డ్రైవర్ నరేష్ పై తగిన చర్యలు తీసుకోవాలని, నేను న్యాయం, చట్ట ప్రకారం తగిన చర్యను అభ్యర్థిస్తూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరభద్ర రావు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాజన్న ఆలయంలో అక్రమార్కులకు అడ్డుకట్ట

**- ఎస్‌పిఎఫ్ ఏఎస్ఐ ఠాకూర్ కరణ్ సింగ్, ఎస్‌పిఎఫ్ సిబ్బంది**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాజన్న ఆలయంలో అడుగడుగునా అక్రమ దర్శనాలు చేపిస్తామంటూ డబ్బులు దండుకుంటున్న దళారులు... వీళ్ళందరికి ఎస్‌పిఎఫ్ ఏఎస్ఐ ఠాకూర్ కరణ్ సింగ్, ఎస్‌పిఎఫ్ సిబ్బంది చెక్‌పెట్టారు. ఆది, సోమవారం వచ్చిందంటే చాలు భక్తులు లక్షల్లో వస్తూ ఉంటారు. ఇదే అదునుగా భావించిన దళారులు గుండం, లడ్డు కౌంటర్ల పక్కన తిరుగుతూ దర్శనాలు చేపిస్తామని నమ్మపలుకుతూ ఒక్కొక్క భక్తుల వద్ద నుండి 200 నుండి 300 వరకు డబ్బులు తీసుకుంటూ ఏదో లైన్ లో నుండి లోపలికి పంపిస్తున్నారు. సోమవారం లడ్డూల కౌంటర్ వద్ద అక్రమంగా బ్లాక్ లో కూడా టికెట్లు అమ్ముతున్న నలుగురిని చాకచాక్యంగా పట్టుకోని వేములవాడ పిఎస్ కు, ఎస్‌పిఎఫ్, ఏఎస్ఐ ఠాకూర్ కరణ్ సింగ్ తరలించారు. కాగా పోలీసులు పకడ్బందీగా వ్యవహరిస్తుండడంతో దళారుల ఆటలు సాగడం లేదు. ఇదిలాగే కొనసాగినట్లయితే కొంత వరకు కన్నా భక్తులు మోసపోకుండా ఉంటారని, ఆలయం పైన ఉండే చిరు వ్యారస్తులు చర్చించుకుంటున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాతవార్త:



సారంగాపూర్ మండలం లో నీ పెంబట్ల గ్రామానికి చెందిన కొలపాక దినేష్ మేడిపల్లి మండలం కొండాపూర్ వద్ద రోడ్డు ప్రమాదం లో మరణించగా సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు . వెంట పాక్స్ చైర్మన్ మల్లారెడ్డి,నాయకులు లక్ష్మి రాజం,ముందుగం రాజేందర్,తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ ఈ పాదయాత్ర ఎందుకు...?

## ప్రభుత్వ చేపట్టే అభివృద్ధి చూసి ఓర్వలేకనా...

కోరుట్ల, ప్రభాతవార్త :



రైతుబంధు, రైతు బీమా, రైతు రుణమాఫీ అంటూ కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాదయాత్ర చేపట్టడం ఎందుకని కోరుట్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులను పక్క త్రోవ పట్టించి లబ్ది పొందేందుకే పాదయాత్ర తప్ప రైతులకు మేలు చేసేందుకు కాదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినాడు తెలంగాణ మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని గడిచిన పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు తెలంగాణ చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల కుటుంబానిదేనన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట విద్యాసాగర్ రావు 100 రోజుల్లోనే ముత్యంపేట చక్కర కర్మాగారాన్ని తెరిపిస్తానని లేదంటే గేటుకి ఉరివేసుకుంటానని చెప్పి మాట తప్పారన్నారు. గత ప్రభుత్వ హయంలో రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కి ధర్నా చెపడితే పైంట్లు వేసుకున్న విల్లు రైతులే కాదని ఎద్దవా చేసిన మాట మరిచారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో వచ్చిన హామీ ప్రకారం ముత్యంపేట చక్కర కర్మాగారం కోసం ఏర్పాటు చేసిన కమిటీ కర్మాగారాన్ని సందర్శించడం కూడా జరిగిందని త్వరలోనే నిధులు మంజూరు చేసి కర్మాగారాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు 18 వేల కోట్ల రుణమాఫీ కూడా చేపట్టడం జరిగిందని త్వరలోనే అర్హులైన రైతులందరికీ తప్పకుండా రుణమాఫీ చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇవ్వడం జరిగిందన్నారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. కోరుట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందంటే అది కేవలం స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు కే హయాంలోనే జరిగిందని కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప వ్యక్తి జువ్వడి రత్నాకర్ రావు అని అన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతొందన్నారు. జిల్లాలో అర్హులైన రైతులు 1, 38లక్షల 142 మంది ఉండగా మూడు మూడు విడితలలో 72వేల 116 మంది 568 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని అందలో కోరుట్ల నియోజకవర్గంలో మొత్తం రైతులు 37,635 ఇప్పటివరకు 121.61 కోట్లతో 14,858 మంది రైతులు లబ్ధిపొందారన్నారు. సాంకేతిక కారణాలవల్ల 4161 మంది ఉన్నారని వాటి పరిష్కారం కోసం కలెక్టర్కు ప్రిన్సిపాల్ సెక్రటరీ లేక రాయడం జరిగిందన్నారు. రెండు లక్షల పైబడి రుణాలు ఉన్న రైతు జిల్లాలో 50వేల 119 మంది ఉండగా త్వరలోనే రెండు లక్షల పైబడి ఉన్న రైతులకు రెండు లక్షల పై ఉన్న మొత్తాన్ని చెల్లించిన తర్వాత రుణమాఫీ జరుగుతుందన్నారు. జగిత్యాల జిల్లాలను కోరుట్ల వేములవాడ జగిత్యాల జిల్లాలలో 1లక్షల 38 వేల 142 అందు రైతులు ఉండగా 1లక్ష 23 వేల 26 మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. పాదయాత్ర పేరుతో ప్రజలను మోసం చేయడమే తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నెత రాజాం. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పేరుమాండ్ల సత్యనారాయణ కొరక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ కౌన్సిలర్లు ఏంబేరి నాగభూషణ్ జిందం లక్ష్మీనారాయణ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎండీ నయీం గంధం గంగాధర్ రహీం నాయకులు పుప్పాల ప్రభాకర్ బద్ది మురళీధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత చిలివేరీ విజయ్ ఏంబరి సత్యనారాయన పీసరి అశోక్ వసీం తెడ్డు విజయ్ కుమార్ చిట్యాల లక్ష్మి నారాయణ దామ కొండయ్య మెట్పల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ఎడ్ల రమేష్ పసుల క్రిష్ణ ప్రసాద్ దశరథం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పల్లపు రాజు పడాల లచ్చన్న అయూబ్ వాజీద్ జక్కుల రాజాం బీసీ సెల్ అధ్యక్షులు లింబాద్రి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శశింధర్ ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ గ్రంధాలయ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ళ సురేష్ ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షులు దూడ రంజిత్ పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మద్రిపల్లి జనార్ధన్ వెంకటాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టిబాబు జాలిల్ కొక్కుల వెంకటేష్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సరికల నరేష్ పల్లపు అశోక్ తొట్ల మహేష్ సైదు గంగాధర్ అవునూరి కాశిరెడ్డి రాజు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలి

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఎందుకు పాదయాత్ర చేపడుతున్నారని, నియోజకవర్గ ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు ఎమె ్మల్యే సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు చెన్నమనేని శ్రీనివాస్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ మీ తండ్రి విద్యాసాగర్‌రావు మూయించాడని, కోరుట్ల నియోజకవర్గంతో పాటూ మరో నాలుగు నియోజకవర్గాల చెరుకు రైతుల జీవితాలతో ఆడుకున్నందుకా ఈ పాదయాత్ర అన్నారు. మీ ప్రభుత్వ హయంలో కొనుగోలు కేంద్రాల వద్ద ఎనిమిది కిలోల దోపిడి చేయించి వరి రైతుల పొట్టకొట్టి కోట్ల దోపిడి చేయించినందుకా, ఆ దోపిడిలో మీ వాటా లేదని ప్రమాణం చేసి పాదయాత్ర చేయండన్నారు. గల్ఫ్ కార్మికులు హమాలీ పని చేసుకోవాలని, వరినాట్లకు కైకిల్లు పోవచ్చు కాదా గల్ఫ్ ఎందుకు పోవుడని లక్షల మంది గల్ఫ్ కార్మికులను వారి కుటుంబాలను అవమానించినం దుకా.. గల్ఫ్ మృతుల కుటుం బాలకు రూ. 5లక్షల పరిహారం ఇస్తామని



ఇవ్వకుండా వారి కుటుంబ సభ్యులను 10సంవత్సరాల పాటూ ఏడిపిం చినందుకా పాదయాత్ర అని అన్నారు. కొం డ్రికర్ల వాగు మీద వంతెన కట్టక ముందే నిర్మాణం పూర్తైంది అన్ని ఎన్నికలకు నిస్సిగ్గగ అబద్ధం ఆడి ఓట్లు దండుకున్నం దుకా... అదే వంతెన ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దయతో జువ్వాడి నర్సింగరావు కృషితో పూర్తి కావస్తుందని తెలుసుకోవాలన్నారు.

# కన్న కూతురు అంత్య క్రియలకు నోచుకోని "పోగుల రాజేశం"

**- జగ్దల్ పూర్ జైల్ నిర్బంధంలో తండ్రి - మంగళవారం జరుగనున్న లత అంత్య క్రియలు**

సారంగాపూర్ ప్రభాత వార్త :

గత శుక్ర వారం వరకట్న దాహంతో హత్య గావించ బడ్డ పోగుల (చంద) లత అంత్య క్రియలకు ఆమె తండ్రి పోగుల రాజేశం నోచుకోవడం లేదు. బిడ్డను కడసారి చూపు చూసుకోవాలని రాజేశంతో పాటు కుటుం బీకులు, బంధువులు, గ్రామస్తులు. కోరుకోగా వారి ఆశలన్నీ అడియాశలు అవుతున్నాయి. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని జగ్దల్ పూర్ జైల్ లో నిర్బంధించబడిన పోగుల రాజేశం విడుదల కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినా ఫలించలేదు. శుక్రవారం లత హత్యకు గురికాగా శవాన్ని తండ్రి కడసారి చూపు కోసం ఫ్రీజర్ లో భద్ర పరిచారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమార స్వామి, సీనియర్ జర్నలిస్ట్



అయిన తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి లు పోగుల రాజేశం భార్య పోగుల మల్లేశ్వరి తో కలిసి వెళ్ళి సోమ వారం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లోని జగ్దల్ పూర్ కోర్టులో బెయిల్ పిటిషన్ వేశారు. జగ్దల్ పూర్ లోని ఎన్. ఐ.ఎ. కోర్టు బెయిల్ మంజూరు చేయలేదు. దీని కారణంగా మంగళ వారం ఉదయం: 930 గంటలకు రేచపల్లి లో లత అంత్య క్రియలు కన్న తండ్రి లేకుండానే జరగనున్నట్లు కుటుంబీకులు తెలిపారు. కాగా లత హత్య కేసు విషయంలో కూడా పలు అనుమానాలతో పాటు పోలీసుల దర్యాప్తు కూడా సరిగా లేనందున రీ పోస్ట్ మార్టం కు అనుకూలంగా ఉండేందుకు శవాన్ని దహనం చేయకుండా ఖననం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు




# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మల్లాపూర్ మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గజ్జెల చంద్రశేఖర్ అనే వ్యక్తి గత 5నెలల క్రతం కోరుట్లలోని ఆర్టీసీ బస్టాండ్‌లో తన ఫోన్ పొగొట్టుకు న్నాడు. ఫోన్ పోయిన విషయంపై కోరుట్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ రికవరీ చేసి సోమవారం బాధితునికి ఎస్సై శ్రీకాంత్ అందజేశారు.

# జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు




కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ మాట్లాడుతూ కలాం విద్యాభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ గంగాప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్‌ఖాన్, శ్రీనివాస్, డింగరి ప్రశాంత్, సుబ్రమణ్యం, వంశీకృష్ణ, రాజు, శ్రీనివాస్, శిరీష, సాయికృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ బి .సత్యప్రసాద్

సారంగాపూర్ ప్రభాతవార్త :



సమగ్ర కుటుంబ సర్వే లో ప్రతి ఒక్కరు. పాల్గొనాలి అని ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు మం డలం లో నీ కోనాపూర్, పెంబట్ల, లక్ష్మీదేవిపల్లి లో కొనసాగుతున్న సామా జిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే, సమగ్ర, ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లా పాలనాధికారి బి . సత్యప్రసాద్ ప్రసాద్ సోమవారం పరి శీలించారు, ఆయన మాట్లాడుతూ సర్వే నిర్వహిస్తున్న ఇంటికి వెళ్లి సర్వే ఫైలు పరిశిలన చేసి పలు సూచనలు చేశారు, ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సర్వే చేయాలన్నారు, కోనపూర్ గ్రామం లో నీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, తూకం వేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లు కు తరలించాలని అన్నారు, వెనువెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని అని అన్నారు ఆయన తో ఎస్సై పులి మధుసూదన్, జిల్లా గ్రామీభివృద్ధి అధికారి రఘువరన్, తహసీల్దార్ జమీర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రావు, అధికారులు పాల్గొన్నారు




# ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి

- మౌలానా అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రంలో ప్రతి విద్యార్థి నాణ్యమైన ఆహారంతో పాటు ఉత్తమమైన విద్య నేర్చుకొని వారి ఎంచుకున్న కలలు సహకారం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాల విద్యానగర్‌లో సోమవారం భారత మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్య దినోత్సవం,మైనార్టీ వెల్ఫేర్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని,వారి చిత్రపటానికి నివాళుల ర్పించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి, విద్యార్థులు,మైనార్టీ నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శనీయం అని,మైనార్టీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల్లో నాణ్యమైన విద్య కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారు. కుల,మత రహిత రాష్ట్ర సాధనే లక్ష్యంగా మైనార్టీ గురుకులాల్లో నాన్ మైనార్టీలకు 20 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నాం.ప్రభుత్వ పాఠశాలలో చదువుతో పాటు సంస్కారం అలవడుతుందని తాను ప్రభుత్వ పాఠశాల విద్యార్థినేనని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో డైట్ చార్జీలు పెంచారని విద్యార్థుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి చిత్రు నాయక్,వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ బద్దం లతజగన్,మైనార్టీ వెల్ఫేర్ సూపరిండెంట్ మహమూద్ అలీ అప్సర్,ఆర్ఎల్‌సి దాసరి రాజేందర్,ప్రిన్సిపల్ మహేందర్,కౌన్సిలర్‌లు కుసరి అనిల్,బొడ్ల జగదీష్,కమాల్,పంబాల రాంకుమార్,నాయకులు ప్రభాత్‌సింగ్ ఠాకూర్, వంశీ, రామకృష్ణ, తిరుపతి, మహేష్, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలకు చేరుకున్న ధర్మజాగరణ రథయాత్ర

- భారతీయ ధర్మాన్ని,సంస్కృతిని కాపాడుకోవాలి
- ధర్మ జాగరణ సమితి విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



అత్యంత పురాతనమైన సనాతన ధర్మాన్ని మనమే కాపాడుకోవాలని ధర్మ జాగరణ సమితి విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న అన్నారు.జగిత్యాల ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమాజాన్ని జాగృతం చేసేందుకు రథయాత్రను చేపట్టారు.ఆదివారం రాయికల్ గుడికోట దేవాలయం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర మండలంలోని వివిధ గ్రామాలను తిరుగుతూ సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు జగిత్యాలకు చేరుకుంది.ఈ సందర్భంగా రథయాత్రకు పెద్దఎత్తున స్వాగతం పలికారు.జగిత్యాల టవర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మజాగరణ సమితి విభాగ్ ప్రముఖ్ ఇప్ప లచ్చన్న మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా మన దేశాన్ని విదేశీయులు పాలించడం వల్ల మన ధర్మాన్ని ,మన సంస్కృతిని కోల్పోయామని తెలిపారు.ధర్మానికి హాని కలిగించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.దేవాలయాల ఆధారంగా ధర్మజాగరణ జరగాలని దీని కోసం ప్రతి హిందువు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని విభాగ్ ప్రముఖ్ వేముల సంతోష్,లక్ష్మీనర్సయ్య,స్వామి,చుక్క ప్రకాష్,సిద్దం మహేష్,ముద్దం గంగారెడ్డి,రంజిత్,పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండలంలో పర్యటించిన ప్రభుత్వ విప్

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం వెల్గొండ,యశ్వంత్‌రావుపేట గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు,మండల నాయకులతో కలిసి సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వరిధాన్యం కొనుగోలు సాఫీగా కొనసాగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సన్నరకం వడ్లకు ఐదువందల రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందని వరిధాన్యం కొనుగోలు విషయంలో ఎక్కడ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎండి మాజీద్,ఎంపిడివో శ్రీనివాస్,ధర్మపురి మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల లావణ్య-లక్ష్మణ్, మండల అధ్యక్షులు వేముల సుభాష్,ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్,బాధనేని రాజేందర్,తాండ్ర సత్యనారాయణరావు,తాజా మాజీ సర్పంచులు పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి

-జగిత్యాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువలేనివి మౌలానా అబుల్ కలాం ఆజాద్ యూత్ అధ్యక్షులు ముజాహిద్ ఆదిల్ అన్నారు.సోమవారం జగిత్యాల పట్టణంలోని తీన్‌ఖని చౌరస్తా వద్ద మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మౌలాన అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఆజాద్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదని,దేశ స్వాతంత్ర్య అనంతరం దేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా విశేష సేవలందించి దేశంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు.దేశ మహనీయుల జయంతులు,వర్ధంతులు అధికారికంగా నిర్వహించకపోవడం సరికాదని అన్నారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు సిరాజోద్దీన్ మన్సూర్,మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షులు మీర్‌ఖాజీం అలీ,మౌలానా మజీద్,హాఫెజ్ అబ్రార్ షరీఫ్,నాయకులు అజహార్,దుమాల రాజ్‌కుమార్,ముజాహిద్ పాట్వరీ,అదిల్ పటేల్,జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సుస్థిరాభివృద్ధి

-మున్సిపల్ కమీషనర్ చిరంజీవి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




స్థానిక ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల పురపాలక సంఘ కమీషనర్ చిరంజీవి విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 11న నిర్వహించబడుతుంది అని తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధుడు,భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ పుట్టిన రోజు సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు.ప్రతి విద్యార్థి చదువు పట్ల ఆసక్తి పెంచుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.అరిగెల అశోక్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలు పాటు విద్యాశాఖమంత్రిగా పనిచేశారని, ఆయన గౌరవార్థం పుట్టిన రోజు జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని 2008 సెప్టెంబర్ 11న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.ఎ శ్రీనివాస్,అసోసియేషన్ ప్రొ.ఎస్సిసి అధికారి లెఫ్టినెంట్ పి.రాజు డాక్టర్ సాయిమధుకర్,గోవర్ధన్,గ్రంథాలయ అధికారి కె.సురేందర్,ఎన్ఎస్ఎస్ అధికారి కె.శ్రీనివాస్,బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ఆజాద్ జయంతి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

స్వతంత్ర్య భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవం,మైనార్టీ సంక్షేమ దినోత్సవాలను స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మౌలానా జీవిత విశేషాలపై బాలికలకు ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. స్వాతంత్ర్య పోరాటంలో,దేశంలో హిందూ,ముస్లింల ఐక్యతకు కృషి చేయడంలో ఆజాద్ నిర్వహించిన పాత్ర మరువలేనిదని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అలియా మక్సూద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తిరుపతిరెడ్డి,అధ్యాపకులు తిరుపతి,సునీత, సుమేర, మాజీద్,సాజిద్,లతీఫ్,నాజియాసుల్తానా,ఇఫ్తికార్,జగన్,శిల్ప,శ్రీలత,మాధవి, స్వరూప,గంగా భవాని,తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ సమస్య బాధితుడికి సాయం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఓ బాధితుడికి అదే గ్రామానికి చెందిన 2009 సంవత్సరం ఎస్ఎస్‌సి మిత్రబృందం సభ్యులు రూ.10500 సాయం అందించారు. గ్రామానికి చెందిన బద్ది గంగారాం గత కొంతకాలం నుండి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు.వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా సదరు మిత్రబృందం సభ్యులు ఇట్టిసాయాన్ని అందించారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా వైద్యాధికారి ప్రమోద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా డిఎం హెచ్‌వోగా నూత నంగా నియా మకం అయిన డా.ప్రమోద్ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.వెంట డా.సమియోద్దీన్ ఉన్నారు.

# సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



సర్వే ఎలాంటి తప్పులు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు.జిల్లాస్థాయి అధికారులతో సమగ్ర కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. సోమవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి ఎమ్మార్వోలు,ఎంపిడివోల,ఎంపివోలు సూపర్వైజర్లు,ఎంఈవో ఇనిమరేటర్లతో సమావేశం నిర్వహించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మండల వారీగా జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అదికారులను అడిగి తెలుసుకున్నారు.రోజు వారి 15 నుండి 20 వరకు ప్రశ్నపత్రాలను వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని అదికారులకు ఆదేశించారు. సెలవు దినాల్లో కూడా ఎనీమరేటర్లు టీచర్ సర్వేలో పాల్గొని కచ్చితంగా వివరాలను నమోదు చేయాలని అలాగే ప్రశ్నపత్రాలను బుక్లెట్ కోడ్ ఆదారితంగా ఫామ్ నింపాలని సూచించారు. సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఫీల్డ్‌కు వెళ్లి రోజువారి ఎన్యుమరేటర్లతో ట్రాకింగ్ చేయాలని ఆదేశించారు.సర్వే ప్రశ్నపత్రం రోజువారి రిపోర్ట్‌ను ఇప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి ఒక్క అధికారి సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొని సర్వేను విజయవంతంగా నిర్వహించాలని ఎవరైనా అధికారులు గాని టీచర్లు సూపర్వైజర్లు ఎన్యూమరేటర్లు సర్వేలో పాల్గొనకుండా ఉంటే వారిపైన కఠిన చర్యలు తీసుకోబడునని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.అలాగే కుటుంబ ఇంటి యజమానులకు వాళ్లతో మాట్లాడుతూ కుటుంబ సర్వే వివరాలు గోప్యంగా ఉంచబడతాయని క్షేత్రస్థాయిలో వారికి తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి,ఆర్డీవోలు,మధుసూదన్,జీవాకర్‌రెడ్డి,శ్రీనివాస్,డిఇవో జగన్మోహన్‌రెడ్డి,డిఆర్‌డివో రఘువరన్,మున్సిపల్ కమిషనర్ చిరంజీవి,జిల్లా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగిత్యాల జిల్లాలో రైతు పాదయాత్ర

**-పాల్గొననున్న మాజీ మంత్రి హరీష్‌రావు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచినా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పాటు రైతులకు రుణమాఫీ చేయడంలో విఫలమైందని,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా రైతాంగ పక్షానికి మద్దతుగా మంగళవారం ఉదయం 8 గంటలకు కోరుట్ల నుండి ప్రారంభం సాయంత్రం చల్‌గల్ వద్ద పాదయాత్రతో కేటీఆర్,హరీష్‌రావులు హాజరుకానున్నారు.కోరుట్ల నుండి జగిత్యాల వరకు జరగబోయే రైతుపాదయాత్రలో పార్టీలకు అతీతంగా రైతు సోదరులు,యువకులు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

**రైతు పాదయాత్ర వివరాలు..**

కోరుట్ల క్యాంపు ఆఫీస్ నుండి వెంకటాపూర్ 5 కిమీ,నాగులాపేట్ ఎక్స్ రోడ్ వద్ద,వెంకటాపూర్ వద్ద 2 నిమిషాల స్టాప్ స్వాగతం.వెంకటాపూర్ నుండి మోహన్‌రావుపేట 2.6 కిమీ.మోహన్‌రావుపేటలో 2 నిమిషాల స్టాప్‌కు స్వాగతం.మోహన్‌రావుపేట నుండి మేడిపల్లి 4.3 కిమీ మేడిపల్లిలో 2 నిమిషాల స్టాప్,పిఎన్ఆర్ గార్డెన్స్‌లో లంచ్‌కు స్వాగతం.మేడిపల్లి నుండి తాటిపల్లి 3 కిమీ.తాటిపల్లి వద్ద 2 నిమిషాల స్టాప్‌కు స్వాగతం.తాటిపల్లి నుండి చల్‌గల్ 3.5 కిమీ.చల్‌గల్ వద్ద 2 నిమిషాల స్టాప్‌కు స్వాగతం.కేటీఆర్,హరీష్‌రావుల ఇక్కడ చేరి బస్టాండ్ వరకు నడవనున్నారు.చల్‌గల్ నుండి జగిత్యాల బస్టాండ్ 4.9 కిమీ.బస్టాండ్ చౌరస్తాలో సాయంత్రం 4.30 నిమిషాలకు చిన్న బహిరంగ సభ నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వనున్నారు.

## శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పేద యువతి పెళ్లికి చేయూత

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



చిన్నాపూర్ గ్రామానికి చెందిన గోనె రాజయ్య కూతురు అనిత పేద యువతి వివాహం నిశ్చయం అయ్యింది.కానీ వారు ఆర్థికంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది. శ్రీసత్యసాయి సేవా సమితి,జగిత్యాల ఆధ్వర్యంలో సంస్థ ద్వారా తక్షణమే స్పందించి వారికి ఆర్థిక సహకారంతో భక్తులు కటకం శ్రీనాథ్,రజనీప్రియల ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహంకు కావాల్సిన ముఖ్య వస్తువులైన దాదాపు రూ.14 వేలు విలువ గల బంగారు మంగళసూత్రం,వెండి మట్టెలు,పెళ్లిచీర,మంగళ హారతిసెట్,కన్యాదాన తాంబూలం,చెంబు,స్టీల్ బిందె,ప్లేట్లు,గ్లాసులు,తదితర వస్తు సామాగ్రిని అలాగే 25 కెజీల బియ్యంను అందజేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్,గుండ రాజశేఖర్,సామ సునీల్,తొడుపునూరి శ్రీనివాస్,పూటూరి భాస్కర్,కోటగిరి శ్రవణ్,బోనగిరి రామనారాయణ,కటకం యశ్వంత్,మహిళా సభ్యులు శ్రీలత,వీణ,అర్చన,విజయ,పద్మ,వసంత,సరిత,రజిత,గంగ రమ, ప్రణీత,హారిక,తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యాకు మార్గదర్శి అబుల్ కలాం

తిమ్మాపూర్, ప్రభాత వార్త




దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉన్నత విద్యకు మార్గదర్శకుడని మానకొండూర్ మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశానికి మొదటి విద్య మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గౌరవార్థం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దూరదృష్టి కారణంగానే దేశంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్(యూజీసీ) ఏర్పడి ఉన్నత విద్యకు అత్యున్నతమార్గం ఏర్పడిందని, అబుల్ కలాం ఆజాద్‌ను దేశంలో ఉన్నత విద్యకు ఊపిరి పోసిన మహనీయులని పేర్కొన్నారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు ఎనలేనిన్నారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో, ఆజాద్ గ్రామీణ పేదలు మరియు బాలికలకు విద్య, వయోజన అక్షరాస్యత, 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, తప్పనిసరి, సార్వత్రిక ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య , వృత్తిపరమైన శిక్షణ తోసహా వివిధ రంగాలపై అబుల్ కలాం ఆజాద్ ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఈ సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ కె.అనిత, ఎ.రత్నాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తకావిష్కరణ చేసిన ప్రభుత్వ విప్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు అమలు సాధ్యాసాధ్యాల గూర్చి గొల్ల పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య రచించిన పుస్తకాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కాంతాకుమారి దంపతులు ఆవిష్కరించి వారిని అభినందించారు.రాష్ట్రంలో విద్యారంగంలో వాస్తవ పరిస్థితులు సమస్యలు పరిష్కారాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యా సమస్యలు అధ్యయనం చేసేందుకు జాతీయ విద్యావిధానం 2020 రాష్ట్రంలో అమలుకు ఆకునూరి మురళి నేతృత్వంలో రాష్ట్ర విద్యా కమిషన్ వేసిన సందర్భంలో కమిషన్ వారు పలువురు విద్యావేత్తల నుంచి విద్యారంగంలోని సమస్యలు,వాటి పరిష్కారానికి సూచనలను స్వీకరిస్తున్న సందర్భంలో ఈ పుస్తకం విద్యా కమిషన్‌కు నివేదించడం జరుగుతుందని రచయిత మల్లయ్య తెలిపారు.

**మెట్‌పల్లి వార్త**



**ఇబ్రహీంపట్నం, మల్లాపూర్**

## డాక్టర్ వెంకట రెడ్డిని సన్మానించిన మార్కెటింగ్ సభ్యులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్పల్లి పట్టణానికి చెందిన డాక్టర్ ముత్యాల వెంకట రెడ్డి అన్నమయ్య హాస్పిటల్ ఐ యం ఏ తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా రెండవసారి గెలుపొందిన సందర్భంగా జగిత్యాల, కోరుట్ల మెట్పల్లి పట్టణాలకు చెందిన మార్కెటింగ్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ వెంకట్ రెడ్డి ని సోమవారం మెటుపల్లి లో కలిసి పూల బోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. మార్కెటింగ్ సభ్యులకు అండగా నిలవాలని సభ్యులు కోరడంతో తప్పకుండా ఏసమస్య వచ్చిన అండగా ఉంటానని మార్కెటింగ్ సభ్యులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, మోర్తాటి శ్రీనివాస్,ఆరే గణేష్, మహమ్మద్ హుస్సేన్, లకావత్ రాజేందర్ నాయక్, అచ్చ ప్రణయ్, సాయి, కురుమ దేవయ్య,పాల్గొన్నారు

## పెద్దాపూర్‌లో ఉచిత పశు వైద్య శిబిరం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

మెట్‌పల్లి మండలం లోని పెద్దాపూర్ గ్రామంలో పశువైద్య , పశు సంవర్థక శాఖ అధ్వర్యంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరంలో భాగంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్య అధికారిణి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి అని , టీకా వల్ల పాల ఉత్పత్తి తగ్గడం, గర్భ స్రావం జరగవని అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం తో నిర్వహిస్తున్న ఈ ఉచిత టీకాల కార్యక్రమం పాడిరైతులు వినియోగించుకుని వ్యాధి నిర్మూలనకు సహాయపడాలని పశు వైద్యాధికారిని మనీషా కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది మురళి, రమణయ్య,చిరంజన్, మోహన్, రైతులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గోదావరిఖని ఎసిపి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గోదావరిఖని ఎసిపి మడత రమేష్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. కాలు నొప్పితో బాధ పడుతూ ఆఫీస్‌లోకి వచ్చి ఫిర్యాదులో చేయలేని పరిస్థితిలో ఉన్న ఓ వృద్దుని వద్దకు నేరుగా వెళ్లి అతని వద్ద నుంచి ఫిర్యాదు తీసుకున్నారు. ఆపై అతని వైద్య ఖర్చులకై ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. యైటింక్లయిన్‌కాలనీకి చెందిన పెద్ద లక్ష్మయ్య తన ఇద్దరు కొడుకులు తన బాగోగులను పట్టించుకోవడం లేదని బాధ పడుతూ గోదావరిఖని ఎసిపి మడత రమేష్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చారు. ఈ క్రమంలో కాలు నొప్పితో బాధ పడుతున్న లక్ష్మయ్య ఆటోలో నుంచి దిగి ఆఫీస్‌లోకి వచ్చి ఫిర్యాదు చేసేలా నడవలేని స్థితిలో ఉండగా, విషయాన్ని తెలుసుకున్నారు. దీంతో వెంటనే స్పందించిన ఎసిపి ఆటోలో కూర్చున్న లక్ష్మయ్య వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకొని ఫిర్యాదును స్వీకరించారు. అక్కడికక్కడే లక్ష్మయ్య కొడుకులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆపై లక్ష్మయ్య వైద్య ఖర్చుల కోసం రూ.1000 ఆర్థిక సహాయంగా అందజేశారు. కాగా నడవలేని స్థితిలో ఉన్న ఫిర్యాదుదారుని వద్దకు వచ్చి ఫిర్యాదు తీసుకోవడమే కాకుండా వైద్య ఖర్చులకు ఎసిపి మడత రమేష్ సహాయం అందించి మానవత్వం చాటుకోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# విజబుల్ పోలీసింగ్ అమలు పరుస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి

**- డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలి**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**- పట్టణ పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన ఎస్పీ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ విధులు ఉండాలని, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని అన్నారు . అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5s అమలు చేసిన తీరు, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకుని, రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... అధికారులు, సిబ్బంది బాధ్యతా యుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని, పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అధికారులు, సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నతాధికారులు తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు. డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా పటిష్టం చేయాలని, గంజాయి కిట్ల సహాయంతో అనుమానిత వ్యక్తులకు టెస్ట్ లు నిర్వహిస్తూ, గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు చెపడుతు, గంజాయి వలన కలుగు అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్పీ గారి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ఎస్.ఐ లు శ్రీకాంత్, రమేష్ ,శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# ఉచిత ఆత్మ రక్షణ శిబిరాన్ని ప్రారంభించిన చైర్పర్సన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :




మహిళలు ఆత్మరక్షణ పై అవగాహన కలిగి ఉండాలి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. సోమవారం త్రివర్ణ సంకల్పశక్తి ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో గిబీని శీబీ.నిలిదీ మిషన్ సురక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక గీత నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత ఆత్మరక్షణ కార్యక్రమం జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో జీవన క్రమంలో మహిళలు పురుషులతో పాటు సమానంగా కొన్ని రంగాలలో పురుషుల కంటే మించి ముందుకు సాగుతూ విజయాలను సాధిస్తున్నారు. అన్ని రంగాలలో తల్లిదండ్రులు మహిళలను ముందుకు ప్రోత్సహిస్తూ వారి ఎదుగుదలలో చాలా ప్రోత్సాహకాన్ని అందించాలి అన్నారు. నేను మున్సిపల్ చైర్ పర్సన్ స్థాయిలో ఉన్నానంటే దాని వెనక మా తల్లిదండ్రులు మా భర్త మరియు మా కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతో ఉంది అని తెలిపారు. సమాజంలో కొంతమంది చీడ పురుగులు మహిళలపై దాడులను చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఇలాంటి సందర్భంలో పిరికితనం, చేతగాని వారిలా వారి అఘాయిత్యాలకు గురికాకుండ మనోధైర్యంతో వారిని ఎదిరించి అలాంటి చీడపురుగులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మ రక్షణ విద్యను నేర్చుకుంటూ గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహనను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనకు ఎదురయ్యే సమస్యలను మనమే ధైర్యంగా ఎదుర్కోవాలని మహిళలు , ముఖ్యంగా ఆత్మస్థైర్యంలో తక్కువ కారదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కామిని వనత గారు , ఉపాధ్యాయులు మరియు గిబీని శీబీ.నిలిదీ మిషన్ సురక్ష నిర్వాహకులు విద్యార్థులు పాల్గొన్నారు...

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- దివ్యాంగురాలి ఇబ్బంది పై కలెక్టర్ సత్వర స్పందన**

**- ప్రజావాణి లో 123 దరఖాస్తుల స్వీకరణ**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త

ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దివ్యాంగురాలి ఇబ్బంది పై కలెక్టర్ సత్వర స్పందన మాన్యువల్ ట్రై సైకిల్ అందజేశారు . కలెక్టర్ కు దివ్యాంగురాలు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు

# ఉచిత చేప పిల్లలు పంపిణీ..

తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులో ఉన్న తిమ్మనకుంటలో సోమవారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఫిషరీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ల నరసింగం గౌడ్ లు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముదిరాజు కులస్తుల జీవనధారం కోసం ఐదువేల చేప పిల్లలను వదలడం జరిగిందని పేర్కొన్నారు. చేప పిల్లలను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు జలగం ప్రవీణు లకు మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు..



## టీపీటీఎఫ్ రాజన్న సిరిసిల్ల

# జిల్లా అధ్యక్షుడుగా దుమాల రమానాథ్ రెడ్డి

**- ప్రధాన కార్యదర్శిగా ఆంజయ్య**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా దోమల రామనాథరెడ్డి ప్రధాన కార్యదర్శిగా అంజయ్య సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఎన్నికల అధికారి అధికారి అశోక్ కుమార్ గారు ఆధ్వర్యంలో ఏకగ్రీవమైనట్లు తెలిపారు. జిల్లా కార్యదర్శులుగా పర్వతి తిరుపతి తాళ్లపల్లి శ్రీధర్ మైలరం తిరుపతి చకినాల రామచంద్రం ఎడ్ల కృష్ణ చైతన్య, రి. రజిని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా రామనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏకగ్రీవానికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. టిపిటిఎఫ్ నిర్మాణంలో మరియు ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు ఉద్యమ నిర్మాణంలో నూతన కమిటీ ముందుంటుందని అన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులను టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ పాతూరి మహేందర్ రెడ్డి, దోర్నాల భూపాల్ రెడ్డి, సత్తు రవీందర్, మాలతి, రజిని రాణి పలువురు ఉపాధ్యాయ నాయకులు అభినందించారు




# ఘనంగా మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త



స్వాతంత్ర సమర యోధుడు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా మోలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి కలెక్టర్ సందీప్ కుమార్ పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, దేశ విద్యా వ్యవస్థ నిర్మాణంలో మోలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ పాల్గొన్నారు వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ సిరిసిల్ల ఆర్డీవో వెంకట్ ఉపేందర్ రెడ్డి , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాధాభాయ్, ఓఎస్డీ సర్వర్ మియా, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ నిర్లక్ష్యంపై ధర్నా... రాస్తారోకో

**-ప్రధాన రహదారిపై గంగపుత్రుల బైఠాయింపు**

గంభీరావుపేట ప్రభాతవార్త:



చేప పిల్లల పంపిణీ నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ గంగ పుత్రులు సోమవారం రాత్రి రోడెక్కారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై ధర్నా రాస్తారోకో నిర్వహించి రోడ్డుపై బైఠాయించారు. చేప పిల్లలు పంపిణీ చేస్తామని అధికారులు ముందుగా చెప్పి పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహించారంటూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మరియు జిల్లా మత్స్యశాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో చేప పిల్లలు పంపిణీ చేస్తామని చెప్పిన అధికారులు సాయంత్రమైనా పంపిణీ చేయకపోవడంపై పలువురు గంగపుత్ర సభ్యులు చేప పిల్లల పంపిణీకై నిరీక్షించవలసి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం చేప పిల్లలను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని శాంతింప చేశారు. కార్యక్రమంలో గంగపుత్ర మండల శాఖ అధ్యక్షులు కరువారి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు పాత రాజనర్సు. సంఘ సభ్యులు రమేష్. బాలరాజు. ధర్మపురి. నరసింహులు. భూమయ్య. కిషన్. దేవయ్యలతోపాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజా పాలన కాదు.. దోపిడీ పరిపాలన

**- రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను ప్రజలు తరిమి కొడతారు**

**- పార్టీకై కష్టపడే వారికి ఎన్నికల్లో టికెట్లు - మాజీ మంత్రి కొప్పుల**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణలో నడుస్తున్నది ప్రజా పాలన కాదని, దోపిడీ పరిపాలనని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దపల్లి నియోజక వర్గ మున్సిపాలిటీ, మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో గదెనెక్కిందని, ఈ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి భాషా, ప్రవర్తన పద్ధతిని ప్రజలు ఎల్లప్పుడూ గమనిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో ప్రజలు తరిమి కొట్టే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కార్యకర్తలు నిజాయితీగా పార్టీ కోసం, కెసిఆర్ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఏదో ఒక అసంతృప్తి, ఏదో కొల్పోయామనే భావన నాయకుల్లో, కార్యకర్తల్లో ఉందని, ఆనాడు ఉద్యమం నుంచి ఇప్పటి వరకు కూడా గులాబీ జెండా, కెసిఆర్ మాటలకు గౌరవం ఉందని, దేశ రాజకీయాల్లో ఒక శక్తిగా బిఆర్ఎస్ పార్టీ, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని అరుదైన ఖ్యాతిని బిఆర్ఎస్ సొంతం చేసుకుందని అన్నారు. స్వలాభం కోసం వచ్చిన వారే, పార్టీ విడిచి పోయారని, వారి కోసం బాధపడే అవసరం లేదని అన్నారు. నిజాయితీతో, నిబద్ధతతో పార్టీ కోసం కష్టపడే వారికి స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఉంటాయని అన్నారు. రానున్న రోజులు బిఆర ఎస్ పార్టీవేనని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, మాజీ జడ్పిటిసి గంట రాములు, మాజీ ఎంపిపిలు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులున్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఆరోగ్యశ్రీ సేవలను పొందడం ప్రజల హక్కుగా భావించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**సిఎం సహాయనిధితో నిరుపేదలకు ఆర్థిక భరోసా**

**ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఆరోగ్యశ్రీ సేవలను పొందడం ప్రజల హక్కుగా భావించాలని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం రాయికల్ మండలం 102 మందికి రూ.48.21 లక్షల చెక్కులు,సారంగాపూర్,బీర్‌పూర్ మండలాలకు చెందిన 104 మందికి రూ.57.18 లక్షలు చెక్కులు మొత్తం రూ.1 కోటీ 5 లక్షల విలువైన సిఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు జీవన్‌రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు.ప్రజలకు విద్య,వైద్య ఉచితంగా అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు మెరుగు పర్చడంతో పాటు ఆరోగ్యశ్రీతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.ఆరోగ్య శ్రీ ఉచిత వైద్య సేవలను 5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు పెంచారని,ఉచితంగా వైద్య సేవలు పొందాలని సూచించారు.ఆరోగ్యశ్రీ లో లేని వైద్య సేవలు నిరుపేదలకు ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సిఎం సహాయనిధి తోడ్పడుతుందని చెప్పారు.ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు.ఆపదలో ఉన్నవారు ఒక్క ఫోన్‌చేస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మసర్థి రమేష్,జితేంధర్‌యాదవ్,కొండ్ర రామచంద్రారెడ్డి,గోపు రాజిరెడ్డి,ఎన్నం మధుకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కరాటే మీట్‌లో అద్వితఁ స్కూల్ విద్యార్థి ప్రతిభ




**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:** కరీంనగర్ అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి విశ్వక్ సేన్ , సంగారెడ్డిలో నిర్వహించిన 68వ శిబిసీ రాష్ట్ర కరాటే మీట్‌లో అసాధారణ విజయం సాధించాడు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి క్రీడాకారుల మధ్య పోటీ పడి, విశ్వక్ అద్భుతమైన నైపుణ్యాన్ని, పట్టుదలని ప్రదర్శించి, స్వర్ణపతకం గెలుచుకొని పంజాబ్‌లో వచ్చే నెలలో జరగబోయే నేషనల్స్‌కు అర్హత సాధించాడు. మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సొగాని ఈ విశిష్ట విజయం సాధించిన విశ్వక్ అభినందనలు తెలిపారు. పాఠశాలకు గర్వకారణమని అన్నారు. రాబోయే నేషనల్ పోటీల్లో విశ్వక్ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# మహిళల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం


**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- గోడపత్రికను ఆవిష్కరించిన రామగుండం సిపి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఎవరైనా మిమ్మల్ని ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్,వాట్సప్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు, లైంగిక వేధింపులకు గురిచేసిన, మిమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేసిన, మీరు పని చేస్తున్న ప్రదేశంలో ఎవరైనా మీ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వెంటనే షీ టీమ్స్ వారిని సంప్రదించాలని, మీరు పని చేసే ప్రదేశాలలో స్వేచ్ఛగా, సురక్షితంగా పని చేయడం ఒక మహిళా ఉద్యోగికిగా మీ హక్కని, విద్యార ఇథనీలు, యువతులు, మహిళల రక్షణే మా ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ వారిచే రామగుండం కమిషనరేట్ షీ టీమ్ విభాగానికి జారీ చేయబడిన టీజింగ్, ర్యాగింగ్, వర్క్ ప్లేస్ హరాస్మెంట్, సోషల్ మీడియా హరాస్మెంట్, తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి అవగాహన సంబంధించిన గోడపత్రికలను రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అధికారులు, షీ టీమ్ సిబ్బందితో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 100కు లేదా, స్థానిక పోలీసులకు, రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్‌ను వాట్సప్ నెంబర్ 6303923700 ద్వారా లేదా ఫేస్ బుక్‌లో షీటీమ్ రామగుండం, ట్విట్టర్‌లో షీటీమ్ ఆర్‌జిఎం, ఇన్‌స్టాగ్రామ్ షీటీమ్ ఆర్‌జిఎంల ద్వారా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్‌ఎసిపి రాఘవేంద్ర రావు, మంచిర్యాల జోన్ సిటీ ఇన్‌ఛార్జి ఎస్ఐ హైమా, పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధి షీటీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎస్పి ప్రభుత్వ భూములను కాపాడండి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ),ప్రభాత వార్త:** హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లోని ఎస్ఆర్ఎస్పి ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ కి సోమవారం యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున సైదాపూర్ రోడ్డులో గల ఎస్ఆర్ఎస్పి ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకోని పలు నిర్మాణాలు చేపడుతున్నారని ఎస్ఆర్ఎస్పి డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ భూమిని ఎడమ, కుడి కాలువ కు ఇరువైపులా భూములు కబ్జా చేసి యధేచ్ఛగా మున్సిపల్ కార్యాలయం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని అన్నారు. ఆక్రమణలు లేకుండా నిర్మిస్తున్నారని అన్నారు. ఆక్రమణలు జరుగుతున్నప్పటికి మున్సిపల్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదని అన్నారు. ఈ విషయం పై హుజురాబాద్ ఆర్‌డివో కి ఫిర్యాదు చేసినట్లు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళిన్నట్లు తెలిపారు. ఎస్ఆర్ఎస్పి ఎడమ, కుడి వైపుల కొన్ని ఎకరాలు అక్రమించుకున్నారని, ఆ ప్రభుత్వ భూమిని అక్రమించుకున్నారని అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోని ఆ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందని అన్నారు. ఈ విషయంపై హుజురాబాద్ ఆర్‌డివో కి ఫిర్యాదు చేసినట్లు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళిన్నట్లు తెలిపారు. తప్పకుండా ఈ విషయం పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## 18లోపు ఓకేషనల్ ఓపెన్ టెన్త్ పరీక్షలకు ఫీజు చెల్లించాలి

**- జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నవంబర్ 18 లోపు ఒకేషనల్ ఓపెన్ టెన్త్ పరీక్షలకు ఫీజు చెల్లించాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ పరీక్షల విభాగం తెలంగాణ నోటిఫికేషన్ ప్రకారం టెన్త్, ఒకేషనల్, ఓపెన్ ఎస్ఎస్‌సి 2025 పరీక్షలురాసే విద్యార్థులు నవంబర్ 18లోగా ఫీజు చెల్లించాలని, 50 రూపాయల ఫైన్‌తో డిసెంబర్ 2 వరకు, 200 రూపాయల ఫైన్‌తో డిసెంబర్ 12 వరకు, 500 రూపాయల లేట్ ఫీజుతో డిసెంబర్ 21 వరకు ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. పరీక్ష ఫీజు దరఖాస్తు వివరాలు సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయుల వద్ద లభిస్తాయని, రెగ్యూలర్ విద్యార్థులు 125 రూపాయలు, మూడు సబ్జెక్టులు రాసే విద్యార్థులు 110 రూపాయలు, మూడు కన్నా ఎక్కువ రాసే వారు 125 రూపాయల ఫీజు చెల్లించాలని, ఇవి కాకుండా అదనంగా ఫీజులు విద్యార్తుల నుంచి వసూలు చేయరాదని, అలా వసూలు చేసిన పాఠశాలలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యతోనే పేదరికం నుంచి శాశ్వత విముక్తి

**- అదనపు కలెక్టర్ డి.వేణు - మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకలు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యతోనే శాశ్వతంగా పేదరికం నుంచి విముక్తి పొందవచ్చని అదనపు కలెక్టర డి.వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్టమొదట నెహ్రూ నాయకత్వంలోని క్యాబినేట్‌లో మౌలానా అబుద్ కలాం ఆజాద్ విద ఆయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీరించారని, ఆయన పుట్టిన రోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంమైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్యపై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు, వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులున్నారు.



# వైద్యరంగంలో ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి



వైద్య విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** వైద్యరంగంలో నూతన ఆవిష్కరణలకు వైద్య విద్యార్థులు శ్రీకారం చుట్టాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం కొత్తపల్లి మెడికల్ కళాశాలలో జరిగిన వైట్ కోట్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వైద్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ వైద్యవృత్తిలో కొనసాగుతూనే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. వైద్యులు ధరించే తెల్ల కోటు సేవా గుణం, నిబద్ధతకు ప్రతీక అని, తెల్లటి కోటు కృషి, అంకితభావం, అభిరుచిని సూచిస్తుందన్నారు. వృత్తి నైపుణ్యం, నైతికత, రోగుల సంరక్షణ పట్ల నిబద్ధత సూచిస్తుందన్నారు. తెల్లటి కోటు చూడడానికి సాదాసీదాగా కనపించినప్పటికీ అది కలిగి ఉన్న జ్ఞానం వెలకట్టలేనిదని ఆయన పేర్కొన్నారు. ఈ తెల్లకోటు వేడుక వైద్య విద్యార్థుల జీవితాల్లో చిరస్మరణీయ ఘట్టమని పేర్కొన్నారు. తెల్లకోటు వేడుకలు జరుపుకోవడం వైద్య కళాశాలల్లోనే కాకుండా ఆరోగ్య సంబంధ రంగాల్లో ఆనవాయితీగా మారిందన్నారు. తెల్లకోటు వేడుకల సంప్రదాయాన్ని తొలుత 1993 లో కొలంబియా విశ్వవిద్యాలయంలో డాక్టర్ అర్నాల్డ్ పి గోల్డ్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. వైద్య విద్యార్థులు డాక్టర్లు గా రాణించాలని, రోగులకు అందించే సేవలతో వైద్యనారాయణులవ్వాలన్నారు

## సహకార సంఘం నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి



**ప్రభాతవార్త, నవంబర్ 11, శంకరపట్నం:** శంకరపట్నం మండల కేంద్రంలో సహకార సంఘ్నా ఆధ్వర్యంలో..నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి ఆర్ వి కన్నన్ సోమవారం తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను ఆయన పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. అనంతరం వంకాయగుడం గ్రామంలో కులగనన సర్వేలో పాల్గొని సర్వే అధికారులకు ఎన్మరేటర్లకు సర్వే వివరాలు తెలుసుకొని తగ్గిన సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమేష్ బాబు సివిల్ సప్లై అధికారి నాగార్జున ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ ఎం పి ఓ నరేందర్ ఆర్ ఐ ప్రత్యూష గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసయ్య తాడికల్ సహకార సంఘం అధ్యక్షులు మధుకర్ రెడ్డి వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గడువులోపు సర్వే పూర్తి చేయాలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ.కర్ణన్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ.కర్ణన్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధిలోని అల్గునూర్‌లో సర్వే జరుగుతున్న తీరును ఆర్వీ.కర్ణన్ కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సోమవారం పరిశీలించారు. సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లతో మాట్లాడుతూ కుటుంబ సభ్యులు అందుబాటులో ఉన్న సమయంలో సర్వే చేయాలని సూచించారు. సర్వే పూర్తయిన ఫారాలను పరిశీలించారు. కుటుంబ యజమానితో మాట్లాడుతూ ఈ సర్వే కేవలం కుల గణన కోసం మాత్రమే కాదని, అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. సర్వే కోసం కేటాయించిన ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సంఖ్యను గురించి కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, మెప్మా పీడీ స్వరూపారాణి ఉన్నారు.

## బంగారు పథకం సాధించిన దీపక్‌ను అభినందించిన ఎమ్మెల్యే

**మానకొండూర్, ప్రభాతవార్త :** దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి పి. దీపక్ ఇటీవల జాతీయస్థాయి యోగాలో హిమాచల్ ప్రదేశ్ ఉనాలో నిర్వహించిన అండర్ 14 విభాగంలో ప్రతిభను కనబరిచి బంగారు పథకాన్ని సాధించారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడా పోటీలలో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థి దీపక్ ను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలలో దీపక్ ను ఆదర్శంగా తీసుకుని పాఠశాలకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ సంయుక్త కార్యదర్శి అనంతలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, వ్యాయామ ఉపాధ్యాయులు శివ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఇంటింటా సర్వే పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా ప్రత్యేక అధికారి ఆర్ వి కర్ణన్

**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటా సర్వే పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ప్రత్యేక అధికారి ఆర్ వి కర్ణ న్ అధికారులకు సూచించారు. సోమవారం మండలంలోని చెంజర్ల గ్రామంలో జిల్లా ప్రత్యేక అధికారి ఆర్ వి కర్ణన్, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి సామాజిక ఆర్థిక రాజకీయ ఉపాధి విద్య కుల సర్వేనుతనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... ప్రతి ఎన్యూమరేటర్ లు సూపర్వైజర్లు అంకితభావంతో పనిచేయాలని ప్రజల నుండి డేటా ను సేకరించి అర్థవంతంగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి వి వరలక్ష్మి, ఎంపీ ఓ కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు .



# కరీంనగర్ వార్త

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త** నవంబర్ 12 నుండి 14వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం లో జరగనున్న 68 వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్17(బాలికల ) హాకీ ఛాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్ మంకమ్మతోట పారమిత పాఠశాలకు చెందిన 8 వ తరగతి విద్యార్థి ప్రణవి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. అదేవిధంగా ఇటీవల సంగారెడ్డి జిల్లా లో జరిగిన 68వ యస్ జిఎఫ్ అండర్ 17 హాకీ బాలుర విభాగం లో పాల్గొన్నాడని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రణవి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయిందన్నారు.. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, రమణ హనుమంతరావు ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు వ్యాయామ ఉపాధ్యాయులు అర్జున్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## క్రీడల్లో గురుకులాల ఖ్యాతిని చాటాలి

### జోనల్ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త** క్రీడాలలో గురుకులాల ఖ్యాతిని చాటాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. సోమవారం మానకొండూర్ మండలం దేవంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడాజ్యోతిని వెలిగించి విద్యార్థుల నుంచి గౌరవ వందనాన్ని ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే తమకు ఆసక్తిగల క్రీడల పై శ్రద్ధ చూపుతూ క్రీడారంగంలో రాణించే దిశగా ముందుకు సాగాలన్నారు. లక్ష్యాల సాధనలో ప్రేరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జోనల్ సాయి క్రీడా పోటీలో ఉమ్మడి కరీంనగర్, సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల జిల్లా 14 గురుకులాల క్రీడాకారులు పాల్గొనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో క్రీడా పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. క్రీడల నిర్వహణకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను 20 జోన్లుగా విభజించి బాలబాలికలకు వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నారు. చదువుల్లోనే కాకుండా క్రీడల్లో రాణిస్తూ గురుకుల ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని ఎమ్మెల్యే విద్యార్థులను కోరారు. జోనల్ స్థాయి క్రీడా పోటీలో దేవంపల్లి గురుకుల విద్యార్థులు చేపట్టిన యోగాసనాలు పలువురిని అబ్బురపరిచాయి. క్రీడా పోటీలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రిన్సిపాల్ జగన్నాథంకు సూచించారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు రేణిగుంట బాబు, సీనియర్ స్వేరో ముగ్గురం రమేష్, ప్రవీణ్, సంపత్, సవిత, సతీష్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఎస్డబ్ల్యూఆర్ఈఐఎస్ సంయుక్త కార్యదర్శి అనంతలక్ష్మి, దేవంపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథం, తాహసిల్దార్ రాజేశ్వరి, ఎంఈఓ మధుసూదనాచారి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# చర్చలు సఫలం,పాత పద్ధతుల కొనసాగింపుకు నిర్ణయం

.జమ్మికుంట నవంబర్ 11;

పత్తి కొనుగోళ్లపై కేంద్రం తీసుకున్న ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3, నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం తెలంగాణ రాష్ట్రంలో మిల్లర్స్ అసోసియేషన్ బందు పిలుపు పాటిస్తున్న తరుణంలో, బొంబాయి నుండి సిఎండి , హైదరాబాదు రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులతో చర్చలు జరిపి పాత పద్ధతినే పాటించాలని మిల్లర్స్ కు రైతులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడంతో చర్చలు సఫలమైనట్లు మిల్లర్స్ అసోసియేషన్ తెలిపింది. మంగళవారం నుండి రైతులు మార్కెట్ కు పత్తిని తీసుకురావాలని మిల్లర్స్ అసోసియేషన్ కోరారు.ఎల్1, ఎల్ 2, ఎల్ 3 అనగా ఒక మిల్లు నిండిన తర్వాత మరొక మిల్లుకు పత్తిని కొనుగోలు చేయాలని అలా జరిగినచో చివరికి ఉన్న మిల్లు లు కనుమరుగై పోతాయని, ఇంత పెట్టుబడులు పెట్టి ఇండస్ట్రీలు నడిపిస్తున్న వారు ఎల్1 ఎల్2 ఎల్3 పద్ధతి అవలంబిస్తే కరెంట్ బిల్లులు కూడా కట్టలేని పరిస్థితులు వస్తాయని, కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మంజునాథ



ఇండస్ట్రీస్ యజమాని అయిత యుగంధర్ అన్నారు. మా బాధను అర్థం చేసుకున్న ప్రభుత్వంకు సీసీఐకి మా యూనియన్ సభ్యులకు మాకు సహకరించిన రైతు సోదరులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడర్ వెనిశెట్టి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## పట్టణవాసి రాజేష్ కు స్వర్ణపుష్పం పుష్కరోత్సవంలో పురస్కారం

### -- స్వర్ణపుష్పం మాస పత్రిక అవార్డుల ప్రధానం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



హృదయ భారతి సేవా సంస్థ వారి సారథ్యంలో స్వర్ణ పుష్పం మాస పత్రిక పుష్కరోత్స వం శతాధిక కవి సమ్మేళనం అవార్డు ప్రధాన ఉత్స వంలో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, జర్నలిస్ట్ ఎన్. రాజేష్ కు సన్మానంతో పాటు అవార్డు ప్రతిభ పురస్కారం అందుకున్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్‌లో కన్నులపండగగా జరిగిన ఈ కార్యక్రమం సంస్కృతి సంప్రదాయాలతో ఉట్టిపడుతూ ప్రముఖ కళాకారులచే కూచిపూడి భరతనాట్యం తదుపరి ప్రముఖ కవుల శతాదిక కవి సమ్మేళనం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బుర్రా వెంకటేశం ఐఏఎస్ సూర్య ధనుంజయ, శ్రీ బాల చంద్ర సుంకు, శ్రీ కసిరెడ్డి వెంకట రెడ్డి, ఆచార్య మసన చెన్నప్ప ఆతిథ్యం వహించగా హృదయ భారతి చైర్‌పర్సన్, స్వర్ణ పుష్పం మాస పత్రిక ఎడిటర్, డా. మంగళ ముక్కపాటి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రముఖ కవులచే రచించబడిన నేటి భారతంలో స్త్రీ సంకలనం ఆవిష్కరణతో పాటు ప్రముఖ కవులకు అవార్డు ప్రధానం జరుగగా ప్రముఖ కవిగా ఎన్ రాజేష్ కు అవార్డు ప్రధానంలో భాగంగా శాలువాతో సన్మానం, సంకలనం, సన్మాన పత్రం, మెమొంటో ను బహుకరించారు. ఈ అవార్డు రావడం పట్ల కవి సంతోషం వ్యక్తం చేయగా ఎన్నో కవితలు, మరెన్నో రచనలు పలు పత్రికల్లో ప్రచురితం అవ్వగా పలు సంకలనం కు ఆధ్యం పోసిన మధుర కవి ఎన్ రాజేష్ ను ఇదోక గొప్ప విషయంగా సభలోని అతిధులు హర్షం వ్యక్తం చేయగా పలువురు ప్రముఖులు కవిని ప్రశంశించారు.

## సమగ్ర కుటుంబ సర్వే పై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు వివరాలు అందజేసి సహకరించాలని తెలంగాణ సాంస్కృతిక సారధి పొత్తూరి రాజు, కళాబృందం కళా ప్రదర్శన నిర్వహించారు. సోమవారం బోయినిపల్లి మండలం వరదవెల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కుటుంబ సమగ్ర సర్వే పై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆ సారథ్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. కుటుంబ ఇంటింటి సర్వే, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధీ, రాజకీయ, కుల గణన వివరాల కోసం గ్రామంలో నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ఇంటింటికి వచ్చే ప్రభుత్వ అధికారులకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని అన్నారు. సంబంధిత జిరాక్స్ కాపీలను అందుబాటులో ఉంచుకోవాలని, అదే విధంగా ప్రభుత్వ పథకాలపై పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీం లీడర్ పోత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో కాంస్య పతకం విజేత

### సాకేత స్కూల్ విద్యార్థి ఎండి అనాస్



కమలాపూర్, ప్రభాత వార్త:

హైదరాబాద్ లోని జెఎన్ఎస్ ఇండోర్ స్టేడియం లో నవంబర్ 10, 2024న జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో సాకేత హైస్కూల్ విద్యార్థి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సాకేత హైస్కూల్ కు చెందిన ఎండి. అనాస్ అనే విద్యార్థి రెజ్లింగ్ రాష్ట్రస్థాయిలో కాంస్య పతాకాన్ని సాధించి పాఠశాలకు ప్రశంసలు తెచ్చిపెట్టాడు. అనాస్ సాధించిన విజయానికి చైర్మన్ డాక్టర్ డి. వేణుగోపాల్, ప్రిన్సిపాల్ మంజుల, పిఈటి వీరన్న, మనోజ్ లు అభినందనలు తెలిపారు. స్కూల్ ఫౌండర్, డాక్టర్ డి. వేణుగోపాల్, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో రాణించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జీ సిహెచ్ నాగిరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, వీరూ, మనోజ్, సిబ్బంది అనాస్ ను అభినందించారు.

## పవిత్ర ఖురాన్‌లో ఉన్న బోదనలను అనుసరించండి.. మౌలానా ఖారీ ఒసామా ఫలాహి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

మనిషి జీవితం సక్రమంగా జరగాలంటే ఇహ పరలోక సాఫల్యం పొందాలంటే ప్రతి మనిషి పవిత్ర ఖురాన్‌లో ఉన్న బోదనలను అనుసరించాలని మౌలానా ఖారీ ఒసామా ఫలాహి, ముఫ్తి ఫయాజ్ మోయుద్దిన్‌లు అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండల కేంద్రంలో ముస్లిం సొదరి, సొదరమణులకు ఖురాన్ పఠించుట, దాని తాత్పర్యాన్ని వారు వివరించారు. ఈ సందర్బంగా మౌలానా ఖారీ ఒసామా ఫలాహి, ముఫ్తి ఫయాజ్‌లు మాట్లాడుతూ తల్లిదండ్రులు మొబైల్ ఫోన్ వాడకం వలన యువతి, యువకులు పెడదారిన పడుతున్నారని, అశ్లీల చిత్రాలు, అబద్దపు మాటలు, విచ్చలవిడి అయ్యాయని వారు అన్నారు. మొబైల ఫోన్ వాడకం చెడు పనులకే కాకుండా కేవలం మంచి పనులకు మాత్రమే బాగుంటుందని వారు కోరారు. మదర్సాలో విద్యార్థులకు ఖురాన్ కంఠస్థం చెపించాలని, ఇక్కడ ఖురాన్ కంఠస్థం చేస్తున్న విద్యార్థినీ, విద్యార్థులలో నిరుపేదల కూడా ఎంతో మంది ఉన్నారని, వారిని ఆదుకోవాలనే స్వభావం ఉన్నవారు మదర్సాలో సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేసారు. అనంతరం ఖురాన్ కంఠస్థం పూర్తి చేసిన ఇద్దరు విద్యార్థులను వారు అభినందించారు. హాఫిజె ఖురాన్‌లను గౌరవించాలని, తమ పిల్లలకు కూడా మదర్సాలో చేర్పించి, హాఫిజ్ ఎ ఖురాన్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదర్సా ప్రిన్సిపల్ మౌలానా షేక్ నయిమ్, జామా మజీద్ అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్, ముఫ్తి షాకీర్, హాఫీజ్ ఫహీం, హాఫీజ్ కలీం, హాఫీజ్ రిజ్వాన్, హాఫిజ్ అబ్దుల్ రజాక్, అహ్మద్, సలీం, ఫరీద్, సహేల్, సోహెల్‌లతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## రాసమల్ల రోజా చూపు సజీవం..

.జమ్మికుంట నవంబర్ 11,



రాసమల్ల రోజా చూపు సజీవమని యోగా గురువు సదాశియ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని చర్చికాలనీకి చెందిన రాసమల్ల రోజా (31)గుండె పోటుతో ఆదివారం సాయంత్రం మృతిచెందగా పబ్బు రవీందర్ ఇచ్చిన సమాచారము మేరకు యోగ గురువు నరహరి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ రావికంటి రాజు నేత్రదానంపై వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా ,కుటుంబసభ్యులు ఒప్పుకోవడంతో యోగా గురువు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్వీపీ టెక్నిషన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ కు పంపించారు.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించి నభర్త రాసమల్ల రవికుమర్,కుమారుడు కార్తికేయ, కూతురు నిహారి క సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్ బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమోళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు

## భక్త ఆంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణకు భూమి పూజ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావి వద్ద గల భక్త ఆంజనేయ స్వామి ఆలయ పునరుద్ధరణకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా దాతల నుంచి సేకరించిన విరాళాలతో రేక్ షెడ్ నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు మాట్లాడుతూ.... హిందూ భక్తులు, దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం



అందించాలని కోరారు. దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందిస్తే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని, భక్త ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నీలోజిపల్లిలో పడకెక్కిన పారిశుద్ధ్యం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో గత రెండు నెలలుగా పారిశుద్ధ్య పనులు నిర్వహించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు. గ్రామంలోని డ్రైనేజీలలో చెత్తా చెదారం, మురుగునీరుతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుందని, గ్రామస్థులు గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్ళినా అధికారుల్లో స్పందన కరువైందని పలువురు గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి చొరవ తీసుకోని డ్రైనేజీలను శుభ్రం చేయించి ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామంలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# విద్యతో పేదరికం నుంచి శాశ్వతంగా విముక్తి

**అదనపు కలెక్టర్ వేణు**

పెద్దపల్లి ప్రభాతవార్త....



విద్యతోనే పేదరికం నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని అదనపు కలెక్టర్ వేణు అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్ట మొదటి నెహ్రూ నాయకత్వంలోని క్యాబినెట్ లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, ఆయన పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. హిందీ అరబిక్ బెంగాలీ ఇంగ్లీష్ భాషలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పండితుడని, 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా పని చేశారని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలు చదువుకోవాలని ఆశయంతో కులమత బేధాలు లేకుండా పని చేశారని అన్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1992 లో భారతరత్న అవార్డు అందజేసి గౌరవించిందని కొనియాడారు వ్యక్తిగతంగా మతపరమైన సంప్రదాయాలు పాటిస్తూ మనమంతా భారతదేశంలో భాగమని తెలిపారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీ విద్యపై దృష్టి పెడుతూ గురుకులాలను ఏర్పాటు చేసిందని, ప్రత్యేకంగా మైనారిటీ బాలికల విద్య పై దృష్టి సారించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇక్కడ అన్ని కులాలు వర్గాల వారు కలిసి చదువుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం

**పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ సమస్త సభ్యుల సేవలు అభినందనీయమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు, సోమవారం పట్టణంలోని హైస్కూల్లో విద్యార్థులకు లక్ష 50 వేల విలువగల స్కూల్ బ్యాగ్స్, భోజన ప్లేట్లు, లైబ్రరీ పుస్తకాలు, రెండు డెస్క్ టాప్ కంప్యూటర్లు, ఒక జిరాక్స్ ప్రింటర్, సైన్స్ విద్య కోసం ఒక సూక్ష్మ దర్శిని తో పాటు విద్యార్థులకు రెండు అల్మా రులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా హాజరైన కోలేటి దామో దర్ మాట్లాడుతూ బెస్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ కోలేటి సతీష్ ఇంత మంచి సామాజిక సేవ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోష మన్నారు. పేద విద్యా ర్థులకు ఉపయోగపడే వస్తువులు అందజేసిన సతీష్ తో పాటు బెస్ట్ రన్నర్ ఆర్గనైజేషన్ వారి కి దామోదర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోలేటి సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ అయిల రమేష్,, అల్లంకి లింగమూర్తి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, పాఠశాల హెచ్ఎం శారద , బాదం వాని, జై శెట్టి సుమ, పెగడ చందు , శెట్టి శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు..

పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ సమీపంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జూలపల్లి వారి ఆధ్వర్యంలో గొట్టె ముక్కల రవీందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోశాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.కొనుగోలు కేంద్రం లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని అమ్ముకొని మద్దతు ధరలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ డైరెక్టర్లు ఉయ్యాల వెంకటేష్,మద్దెల స్వామి,బొజ్జ కనకయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గంగిపల్లి ముక్కయ్య,జక్కని శంకరయ్య, బొజ్జ శ్రీనివాస్,లింగయ్య,కనకయ్య, సీఈవో సురేష్,కరుణాకర్,స్వామి రైతులు హమాలీలు పాల్గొన్నారు.

## ఎలిగేడులో పశు వైద్య శిబిరం

ప్రభాతవార్త ఎలిగేడు



తెలంగాణ ప్రభుత్వం పశువులకు గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉచితంగా నివారణ టీకాలను అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎలిగేడు పశు వైద్యాధికారి రూఫస్ అన్నారు సోమవారం కరీంనగర్ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు 302 పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలు మూడు కృత్రిమ గర్భధారణ 15 గర్భకోశ వ్యాధి చికిత్సలు 42 నట్టల నివారణ మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు అసిస్టెంట్ శంకర్ గోపాలమిత్ర సూపర్వైజర్ జానీ గోపాలమిత్ర సమ్మయ్య లతోపాటు రైతులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ఎండపల్లి లక్ష్మి గణపతి క్వారీలో మృతి చెందిన వలస కార్మికుడి కుటుంబానికి, సుల్తానాబాద్ రాజారాణి గోదాంలో మృతిచెందిన యువకుడి కుటుంబాలకు రూ. 30 లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని, కుటుంబంలో ఒకరికి ఉపాధి కోసం ఉద్యోగం కల్పించాలని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఉమ్మడి జిల్లా లేబర్ అధికారికి వినతిపత్రం అందజేశారు. వలస కార్మికులకు కార్మిక రక్షణ చట్టాలు అమలు చేయాలని కోరారు. ప్రమాదకర పని చేసే కార్మికులకు ఆయా సంస్థలు, యాజమాన్యాలు భీమా సౌకర్యం కల్పించడం లేదని వాపోయారు. తక్షణమే చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అలువాల ప్రశాంత్, కందె కరుణాకర్, అలువాల శంకరయ్య పాల్గొన్నారు.

## ఇంటింటి సమగ్ర సర్వే పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

ఎలిగేడు, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వే సోమవారం మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో1048 ఇళ్లను సర్వే నిర్వహించినట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్యశాఖ అధికారి రమేష్ కుమార్ నాయుడు ఎలిగేడు నర్సాపూర్ లాల పల్లె గ్రామాల్లో పరిశీలించి పలు సూచనలు చేశారు సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు వీరి వెంట తహసిల్దార్ బషీరుద్దీన్ ఎనిమినేటర్స్ ప్రజలు పాల్గొన్నారు

## ఎంపీ వంశీని కలిసిన గ్రంథాలయ చైర్మన్ అన్నయ్యగౌడ్

సుల్తానాబాద్ ప్రభాతవార్త :



ఎద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను సోమవారం హైదరాబాదులో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు తన ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సమస్యలపై అన్నయ్య గౌడ్ ఎంపీకి వివరించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సజ్జద్ , సుల్తానాబాద్ మార్కెట్ డైరెక్టర్ కందుల పోశాలు తదితరులు ఉన్నారు

## ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

ఓదెల ప్రభాత వార్త



వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి పెద్దపల్లి వ్యవసాయ డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ ఓదెల మండల పరిధి లో గల గుండ్ల పల్లి ,కనగర్తి ,మడక, ఓదెల, న్నాసానిపల్లి, కొల నూర్ గ్రామాల పరిధి లో నీ వరి ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ సెంటర్ ఇన్చార్జి లు మరియు ఏఈఓ లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని 41 కేజీ ల కంటే ఎక్కువ ధాన్యం తూకం వేయొద్దు అని సూచించారు. గన్నీ సంచులు లారీలు సమ న్వయం చేసుకుంటూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఏ ఈ ఓ లు అనిల్, సంధ్య, రాకేష్ సెంటర్ ఇన్చార్జి లు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై విచారణ చేపట్టాలి

పెద్దపల్లి ప్రభాతవార్త...



సుల్తానాబాద్ మండలం లోని రాముని పల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 288 లో ప్రభుత్వ భూమిని దాదాపు 20 గుంటల భూమిని తొ గర్రాయి గ్రామా నికి చెందిన వ్యక్తి తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి అండదం డలతో కబ్జా చేసి చుట్టూ కంచ వేశాడని, తాసిల్దార్ డబ్బులు తీసుకుని ఆక్రమణ చేసిన వ్యక్తికి వత్తాసు పలుకుతున్నాడని వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి ఆవునూరి సతీష్ సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వేణు కు వినతిపత్రం సమర్పించారు

# విద్యరంగాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.



పెండింగ్ స్కాలర్ షిప్‌లను విడుదల చేయడం లేదని ఫీజ్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న విద్యా శాఖ లో సమస్యలను పరిష్కారించడంలో విఫలం అవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో స్కాలర్ షిప్ ఫీజ్ రియంబర్స్ మెంట్ 7650వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా విద్యార్థులను నిర్లక్ష్యం చేసిందని ప్రస్తుతం కాంగ్రెస్‌ప్రభుత్వం కూడా అదే త్రోవలో నడుస్తుందని అన్నారు. తక్షణమే రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోతే అందోళన కార్యక్రమాలు చెపడుతామని హెచ్చరించారు.

# మౌలానా విద్యారంగానికి అందించిన సేవలు మరువలేనివి

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యారంగానికి అందించిన సేవలు మరువలేనివని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జీ



ప్రధానోపాధ్యాయులు కానిగంటి రాజమౌళి అన్నారు. ఈ మేరకు మౌలానా జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడారు. బారతదేశం మొదటి విద్యాశాఖమంత్రిగా యూని వర్సిటి గ్రాంట్ కమీషన్ ఐఐటిలను దేశంలో నెలకొల్పి విద్యారంగానికి అంది ంచిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్, హరిత, వెంకటేశ్వర్‌రావు, ఉమాదేవి, ప్రార్థన అనిత, లక్ష్మి, పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి పలువురు విద్యార్థులు పాల్గోన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పలువురు నాయకులు

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్లెం సదాశివరెడ్డి, కల్లెం మదుసుదన్ రెడ్డిల తల్లిదండ్రులు కల్లెం శంకరమ్మ రాజిరెడ్డిలు గత కొద్ది రోజుల క్రిందట మృతిచెందగా పలువురు నేతలు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు సుడా మాజీ చైర్మెన్ జి.వి. రామకృష్ణరావు, మాజీ ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాదాసు లక్ష్మణ్‌రావు, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మమల్లారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, బిఆర్ఎస్ పార్టీమండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ అద్యక్షులు బందారపు అజయ్‌కుమార్, సీనియర్ నాయకులు సిపెల్లి గంగయ్య, స్వామిరెడ్డి, నాగిరెడ్డి, తదితరులు పాల్గోని సంతాపం తెలిపి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.



# ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని అబినందించిన జిల్లా కలెక్టర్

<u>చొప్పదండి ప్రభాతవార్త:</u>

చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



ప్రత్యేకంగా అభినందించారు.గత మూడు సంవత్సరాలుగా చొప్పదండి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు లేకపోవడంతో గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రసవాలను ప్రారంభించడంతో జిల్లా కలెక్టర్ వైద్యులను, ఆసుపత్రి సిహెచ్ఒవెంకటస్వామిని శాలువా కప్పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు డా. చంద్రశేఖర్, తదితరులు పాల్గోన్నారు.

# మధుమేహం వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

<u>యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.</u>

మధుమేహం వచ్చిన వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మ అన్నారు. అంతర్జాతీయ




మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 3 పరిధి ఓసిపి 1 ప్రాజెక్ట్‌పై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మ మధుమేహం రావడానికి గల కారణాలను, మధుమేహం భారీన పడిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉద్యోగులకు వివరించారు. మధుమేహం వచ్చిన వారు మందులను వాడాలని, ఆహార నియమాలను పాటించాలని, రోజూ వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి జింగిటి రాజశేఖర్ ఉద్యోగులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి 1 మెనేజర్ ఉదయ్ హరిజన్, డివైపిఎం సునీల్ ప్రసాద్, గుర్తింపు సంఘం నాయకులు డిటి రావు, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



# 14న పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</u>

ఈ నెల 14 సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పెద్దపల్లి జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చైర్మన్‌గా జిల్లా అభివృద్ధి సమన్వయ మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగుతుందని, ఇందులో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి, ప్రభుత్వ విప్, శాసన మండలి సభ్యులు పాల్గొంటారని, ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించిన సమాచారంతో సంబంధిత అధికారులు విధిగా ఈ సమావేశానికి హాజరు కావాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

<u>పెద్దపల్లి క్రైం, ప్రభాతవార్త.</u>

పెద్దపల్లి జిల్లా ఎండపల్లి లక్ష్మిగణపతి క్వారీలో మృతి చెందిన వలస కార్మికుడి కుటుంబానికి, సుల్తానాబాద్ రాజారాణి గోదాంలో మృతి చెందిన యువకుడి కుటుంబాలకు రూ.30లక్షల చొప్పున నష్టపరిహారం ఇప్పించాలని, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. సోమవారం ఉమ్మడి జిల్లా లేబర్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. వలస కార్మికులకు కార్మిక రక్షణ చట్టాలు అమలు చేయాలని కోరారు. ప్రమాదకర పని చేసే కార్మికులకు ఆయా సంస్థలు, యాజమాన్యాలు బీమా సౌకర్యం కల్పించడం లేదని వాపోయారు. తక్షణమే చర్యలు చేపట్టి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలువాట ప్రశాంత్, కండె కరుణాకర్, అలువాట శంకరయ్య తదితరులున్నారు.



# ఇప్పటి వరకు ఏ విధంగా క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అలాగే సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలి

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

## - 28 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అధికారులను అభినందించిన సిపి

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.</u>

కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటి వరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ 28 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అధికారులకు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న 1996 బ్యాచ్‌లో ఎంపికైన ఎఆర్ ఎసిపి ప్రతాప్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, పిసిఆర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌లు 28 సంవత్సరాల పోలీస్ సర్వీస్ పూర్తయిన సందర్భంగా రామగుండం సిపి ఎం.శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపి అధికారులతో కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలలో పోలీసు శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్‌ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, టాస్క్‌ఫోర్స్ ఎసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, పిసిఆర్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఉన్నారు.



# అన్ని వర్గాల సమ న్యాయం చేసేందుకు కుటుంబ సర్వే

- కుల గణనపై కెటిఆర్ అనవసరపు ఆరోపణలు
- సర్వేను దేశ వ్యాప్తంగా నిర్వహించాలంటే బిజెపి రాద్ధాంతం
- రాష్ట్ర బిసి, సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం

వేములవాడ, ప్రభాతవార్త.



సామాజికంగా, ఆర్థికంగా, విద్య, ఉపాధి, రాజకీయంగా అన్ని వర్గాల సమ న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర బిసి, సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కుల గణనపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అనవసరపు ఆరోపణలు చస్తున్నారని అన్నారు. బిసిల విషయంలో కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తూ మాట్లాడుతున్నారని, అసలు బిసిల గురించి మాట్లాడే నైతిక హక్కు కెటిఆర్‌కు లేదని అన్నారు. ఉన్నత పదవులను ఎస్సీలకు, బిసిలకు ఇచ్చిన తర్వాత కెటిఆర్ మాట్లాడాలని హితవు పలికారు. రాష్ట్రంలో విజయవంతం కొనసాగుతున్న ఇలాంటి సర్వేను దేశ వ్యాప్తంగా నిర్వహించాలని కోరితే బిజెపి అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సర్వే కోసం వచ్చే వారికి ప్రతీ ఒక్కరూ సహకరించి, వివరాలు ఇవ్వాలని, తాము చేస్తున్న సర్వే ద్వారా ప్రజలకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది పెట్టే ప్రశ్నలు అడగటం లేదని, ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి, కుల సర్వేను విజయవంతం చేయాలని కోరారు. ఈ సర్వేతో భవిష్యత్ ప్రణాళికకు, అభివృద్ధి దోహద పడుతుందని అన్నారు.

# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

- భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు
- స్వామివారిని దర్శించుకున్న 80వేల మంది భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. సత్యనారాయణ వ్రతం, కల్యాణాలు జరిపించుకున్నారు. స్వామి వారిని దర్శనానికి ఐదు గంటల సమయం పట్టింది. 80వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం నుంచే మహిళలు భక్తి శ్రద్ధలతో ఆలయం ముందు రావి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు...**

కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలోని కల్యాణ మండపంలో వైభవంగా మహాలింగార్చన గావించారు.

# జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

చందుర్తి, ప్రభాతవార్త.



జాతీయ బిసి సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శ రాములు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధికార ప్రతినిధిగా కోరుట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా గాజుల మోహన్నుఉ నియమించినట్లు పర్శ రాములు తెలిపారు. ఈ సందర్భంగా పర్శ రాములు మాట్లాడుతూ బిసిలకు విద్య, ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిల్ల వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి బైరవేణి గోపి గౌడ్, జిల్లా కార్యదర్శులు ఎడ్ల నరేందర్, సిలువేణి మల్లేశం, అరుణ్ తేజ చారి, పెద్దోళ్ల బాలయ్య, షార్ఫోద్దిన్ తదితరులున్నారు.

# పాడి పశువుల పెంపకంపై దృష్టి సారించాలి

ఓదెల ప్రభాత వార్త.

రైతుల వ్యవస్నాయతో పాటు పాడి పశువుల పెంపక పై దృష్టి సారించాలని ఓదెల మండల పశు వైద్యాధికారి తూముల మల్లేశం సూచించారు. కరీంనగర్ పశుగణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ రాఘవ ఆధ్వర్యంలో పిట్టల ఏల్లయ్యపల్లి గ్రామం లో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు దూడల పెంపకంపై అవగాహన కల్పించారు. నట్టలనివారణ మందులను, మినరల్ మిక్చర్ పౌడర్ ను అందించారు. గోపాలమిత్ర ద్వారా పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందిన్నారు. దీని విలువ 600 రూపాయలు ఉంటుందని ప్రభుత్వ రాయితీపై రైతులకు 250 రూపాయలకే అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు 42, కృత్రిమ గర్భధారణ 4, దూడల నట్ట నివారణ మందులు 26, తాగించారు. రైతులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిట్టల కొమురయ్య, ఐలయ్య యాదవ్, గోపాలమిత్రులు గోపతి ప్రవీన్, ఓదేలు, మహేశ్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ,మునేదర్, గణేష్, డైరీ ప్రెసిడెంట్ యాదగిరి స్వామి,పాడి రైతులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మెరుగు లక్ష్మిరాజం అనారోగ్య సమస్యలతో బాధ పడుతుండగా, అతవ్యసర చికిత్స కోసం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు తెలపగా, తక్షణమే స్పందించిన నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించాల్సిందిగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు రూ.2.50లక్షల రూపాయలు మంజూరు చేయించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించి ప్రబుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ సోమవారం తనిఖీ చేశారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల హాజరు, బోధన తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 13 నుంచి 15 వరకు భక్తుల అభిషేకాల నిలిపివేత

వేములవాడ, ప్రభాతవార్త.

ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి భక్తులచే నిర్వహించే అభిషేక కార్యక్రమాలను నిలిపివేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 02.11.2024 నుంచి 01.12.2024 వరకు కార్తీక మాసాన్ని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో భక్తులచే నిర్వహించే అభిషేకాలు నిలిపివేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అన్నపూజలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. భక్తులు సహకరించాలని కోరారు.




# బిజెపి జిల్లా స్థాయి వర్క్‌షాప్

వేములవాడ, ప్రభాతవార్త.



బిజెపి సంస్థాగత ఎన్నికల్లో భాగంగా జిల్లా స్థాయి వర్క్‌షాప్ సోమవారం వేములవాడలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి.సుభాష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఎన్నికల ఇన్‌ఛార్జి గోపు బాలరాజు, ఎర్రం మహేష్, కిష్టస్వామి, సంటి మహేష్, రేగుల సంతోష్ బాబు, మార్త సత్తయ్య, శీలం రాజు, మండల అధ్యక్షులు ఉన్నారు.

# పేదలకు అండగా సిఎంఆర్‌ఎఫ్



కొనరావుపేట, ప్రభాతవార్త.

పేద ప్రజలకు అండగా సిఎంఆర్‌ఎఫ్ నిలుస్తుందని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కును కదిరే లాస్య 26వేల రూపాయలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీదైన వైద్యం చేయించుకునే వారికి ప్రభుత్వం సిఎంఆర్‌ఎఫ్ ద్వారా సహాయం చేస్తుందని, పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమపథకాలు అందజేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బందెల సదానందం, అజీమ్ పాషా, అవధూత శ్రీధర్, గౌరు బక్కన్న, కర్ల రాజేష్, అనుముల తిరుపతి, లింగంపల్లి జాన్, పుజం రాజం, కదిరి మహేందర్, బందెల ప్రభాకర్, మారుపాక కొత్త కొండ మధు, ఎలగందుల లవన్, మాటల ఆనందం, లింగంపల్లి అనోకు, సారెడ్ల రాజారాం తదితరులున్నారు.

# అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులు, విద్యార్థుల మూత్రశాలల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు కట్కూరి ముఖేష్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. పాఠశాలలో 124 మంది విద్యార్థులు ఉండగ, రెండు అదనపు తరగతి గదులు, బాల బాలికలకు మూత్రశాలల నిర్మాణం కోసం శాసన సభ్యులు, ప్రబుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, నాగరాజు, బొల్లిపల్లి

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా సర్దార్ రవిందర్ సింగ్‌ను గెలిపించండి

### - శాతవాహన జెపిసి

### వ్యవస్థాపక చైర్మన్ చైతన్య

మంథని - ప్రభాతవార్త

త్వరలో జరుగబోయే కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్న సర్దార్ రవిందర్‌సింగ్‌ను పట్టభ ద్రులు ఆదరించి గెలిపించాలని శాతవాహన యూనివర్సిటీ జేపిసి వ్యవస్థాపకులు చెన్నమల్ల చైతన్య కోరారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గంలోని సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మినరసింహస్వామిని దర్శిం చకుని రవిందర్‌సింగ్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు చేశామని ఆయన తెలిపారు. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లా పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును రవీందర్ సింగ్‌కు వేయాలని ఆయన కోరారు. నిజాయితీ పరునిగా పేరున్న రవీందర్‌సింగ్ ఒక్క రూపాయితో సేవ చేయవచ్చుఅని సృష్టించిన మంచి మనసున్న నాయకుడు రవిందర్‌సింగ్ అని ఆయన అన్నారు. నేడు విద్యను వ్యాపారం చేస్తూ రాజకీయాల్లో కొంతమంది వస్తున్నారని అలాంటి వారికి తగిన విధంగా బుద్దిచెప్పాలని ఆన్నారు. రవిందర్‌సింగ్ పట్టభద్రుల గొంతుకకా శాసనమండలిలో అడుగు పెట్టే విధంగా అందరు కలిసి కట్టుగా పనిచేసి గెలిపించుకోవాలన్నారు. దీనిలో



భాగంగా శాతవాహన జెపిసి ఆధ్వ ర్యంలో ప్రతి గ్రామంలో గడపగడపకు వెళ్లి పట్టభద్రలను చైతన్య పరుస్తున్నామని ఆయన అన్నారు. పట్టభద్రుల బతుకులతో వ్యాపారం చేసే బడా వ్యాపారులు కావాలా లేక వారి జీవితాల్లో వెలుగులు తీసుకవచ్చే సర్దార్ రవిందర్‌సింగ్ కావాలో పట్టభద్రులు ఆలోచించు కోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో రవిందర్‌సింగ్ చేసిన పోరాటం అందరికి తెలిసిందేనని ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ సాధిం చటంలో కీలకపా త్ర పోషించిన రవిందర్‌సింగ్‌తో పోటీపడుతున్న అభ్యర్థులను పట్టభద్రులు గమనించాలన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచే విధంగా మాట్లాడినటువంటి బడా వ్యాపారులు నేడు ఎమ్మెల్సీగా పోటీ చేయటానికి ముందుకు రావటం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న బడా వ్యాపారులపైన ఉక్కుపాదం మోపి నీతి, నిజాయితీతో పట్టభద్రుల జీవితాలను కాపాడే ప్రయత్నంచేసే రవిందం ˉసింగ్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని ఆయన కోరారు. విద్యను అమ్ముకొని సోమ్ముచేసుకునే వ్యాపారులు రాజకీయాలు చేస్తే పట్టభద్రుల జీవితాలు మరింత దయనీయంగా మారుతాయని ఆయన అన్నారు. ఈ సమావేశంలో శనిగరం అరుణ్‌కుమార్, బొడ ˊకుంట రమేష్, నైతం మహేష్, సుధీర్, శివ, పవన్, ఉమర్, అనూఫ్‌రెడ్డి పాల్గొన్నారు.




## కొనసాగుతున్న కుల గణన సమగ్ర సర్వే

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన సమగ్ర సర్వే వేగవంతం అయింది. ప్రభుత్వము కుల గణనా, ఆర్థిక, రాజకీయ ఇతర అంశాలపై సర్వే నిర్వహిస్తుంది. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఎన్యుమారేటర్లు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకుంటున్నారు. ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల శారదా, డిప్యూటీ తహసీల్దార్ రుద్రంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారు.

## గట్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది

### - భాదిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల భరోసా

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణ శివారులోని పుట్టపాక గ్రామంవద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పొయ్యిల గట్టయ్య కుటుంబాని ్న ప్రభుత్వం పక్షాన ఆదుకుంటుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆదివారం రాత్రి ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లిన కా ంగ్రెస్ నాయకులు భాదితులను ఓదార్చారు. ప్రమాదం జరిగిన విషయాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లామని మంత్రి స్పందించి వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసి ప్రభుత్వం నుండి ఆదుకునే విధంగా చూస్తామని హామి ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మంత్రి శ్రీదర్‌బాబు ఆదేశాల మేరకు తాము వచ్చామని ధైర్యంగా ఉండాలని వారు అన్నారు. భాదిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రమాదానికి కారణమైన లారీ యజమాన్యం సుశీ ఇన్‌ఫ్రా కంపెనీతో మాట్లాడి రూ.10లక్షలు నష్టపరిహారం భాదితుల ఇంట్లో ఇద్దరికి ఉద్యోగంతో పాటు తక్షణ సహాయం కింద రూ.లక్ష రూపాయాలు అందించటం జరుగుతుందని వారు మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం తదతరులు తెలిపారు.

## సర్టిఫికేట్ వేరిఫికేషన్ చేయించి న్యాయం చేయాలి

### -పట్టభధ్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిరుద్యోగ అభ్యర్థుల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



డీఎస్సి 2024 లో 25, జీవో 9991 లను అనుసరించకుండా డిఎస్సీ 2024 జరిగిన రిక్రూట్మెంట్ లో అనర్హులను ఎంపిక చేయడం జరిగిందని తిరిగి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించాలని సోమవారం నిరుద్యోగ అభ్యర్థులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఒక వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత లేని విద్వాన్ భూషణ్ మాధ్యమ సర్టిఫికెట్లతో చేసిన ఎంఏ హింది,హెచ్ పి టి అభ్యర్థులకు అన్యాయం జరిగిందని తిరిగి సర్టిఫికేట్ వేరిఫికేషన్ జరిపించి సరైన న్యాయం జరిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి నిరుద్యోగ అభ్యర్థులు వినతిపత్రం అందించగా, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

రామగిరి ప్రభాతవార్త :



ఆర్జీ త్రీ ఏరియా లో రిమెడేషన్ ప్లాన్ వర్క్స్ లో భాగంగా ముల్కలపల్లి లో సీసీ రోడ్డు మరియు జూలపల్లి లో సీసీ డ్రైన్ నిర్మించుటకు సోమవారం ఆర్ జి త్రీ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ సుధాకర్ రావు భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ఇప్పటికే దాదాపు నాలుగు కోట్లకు పైగా అభివృద్ధి పనులకు డబ్బులు వెచ్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా, యువత అన్ని రంగాల్లో రాణించే విధంగా తమ వంతు సహకారం చేస్తుందని,ముఖ్యంగా మహిళలకు స్వయం ఉపాధి పథకం కింద అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ఆర్జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర్ రావు మరియు ప్రాజెక్టు ఆఫీసర్ ఓసీపీ 1 రాజశేఖర్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ రామచంద్ర రెడ్డి,ఐన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బెల్లం శ్రీనివాస్, డివైజిఎం సివిల్ రాజేంద్రకుమార్,ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ కిషన్,డివైఎస్సి రామకృష్ణ,కాంట్రాక్టర్ బత్తిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సారంగాపూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రెచ్చపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం కుమార్తె పోగుల లత నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం రేవోజీపేట్ గ్రామం లో ఈనెల శుక్రవారం వరకట్న వేధింపులకు హత్య కు గురైంది అని తల్లి మల్లీశ్వరి పేర్కొన్న సంఘటన చోటు చేసుకుంది ఆ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పట్ట భద్రుల. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రెచపల్లీ. గ్రామం లో స్వయంగా వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు మృతి కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,నిర్మల్ జిల్లా ఖానాపూర్ ది సైదరావ్ చరవాణి లో మాట్లాడి సంఘటన సంబం ధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు మృతి కి గల కారణాలను సరియైన పద్ధతి లో పారదర్శకంగా విచారణ చేపట్టాలని, కోరారు ఆయన తో పాటు నాయకులు కొండ్రా రామచంద్రా రెడ్డి, ఇబ్రహీం,ఆకుల రాజిరెడ్డి,ప్రసాద్ గౌడ్,బేర మహేష్,అసాది రాజన్న , ఆసాది హరీష్,బాస మల్లన్న తదితరులు పాల్గొన్నారు

## భిక్షేశ్వరాలయంలో ఏకాదశ రుద్రాభిషేకం

మంథని,ప్రభాతవార్త



ఏకాదశి తిథిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని తమ్మి చెరుకట్ట వీధిలో గల శ్రీ బిక్షేశ్వర ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని మంథని పట్టణంలోని అన్ని శివాలయాల్లోఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా సోమవారం శ్రీ బిక్షేశ్వరాలయంలో వేద పండితులు లోక కళ్యాణార్థం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం మొత్తం దీపాలతో అలంకరించారు. ఈ ఏకాదశి రుద్రాభిషేకం కార్యక్రమం వేద పండితులు ఒజ్జల గణేష్ రుద్రాభిషేకం నిర్వహించగా ఈ కార్యక్రమంలో మహావాది శివ, పల్లి సంజీవరావు, మహావాది విజయ్ కుమార్, రంగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడి సుర్యరావుకు నివాళులు అర్పించిన న్యాయవాదులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైకోర్టు జడ్జి శ్రీమతి జువ్వాడి శ్రీదేవి తండ్రి సూర్యారావు గారు ఈ మధ్య కాలంలో మరణించగా ఈ రోజు తిమ్మాపూర్ లోని తమ నివాసంలో సుర్యరావు చిత్ర పటానికి హైకోర్టు జడ్జి శ్రీదేవితో కలసి న్యాయవాదులు నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డబ్బు లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షుడు పునుగోటి వెంకటేశ్వర్ రావు మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెత్తెపు లక్ష్మణ్ సినియర్ న్యాయవాది గడ్డం లింగారెడ్డి ధర్మపురి కోర్టు బార్ అసోసియేషన్ ట్రెజరీ జాజాల రమేష్ న్యాయవాది ఇమ్మడి శ్రీనివాస్ కలమడుగు కీర్తి , రాజరపు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల కార్మికుల బతుకుల ఆగం చేసింది కేటీఆర్

**-నేత కార్మికులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**- వ్యక్తి గత కారణాలవల్ల ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం**

**- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల నేత కార్మికుల బతుకులను ఆగం చేసింది కేటీఆర్ అని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ అన్నారు. పార్టీ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పది సంత్సరాలపాటు మంత్రిగా ఉండి సిరిసిల్ల నేత కార్మికులకు అగం చేశాడు అన్నారు .కొంత మంది కోసం వస్త్ర పరిశ్రమ వ్యవస్థను అతలాకుతలం చేసి ఓట్ల కోసం పబ్బం గడుపుకున్నారు. ఓట్ల కోసం బతుకమ్మ చీరెల బిల్లు 270 కోట్ల బకాయిలు పెడితే మా ప్రభుత్వం విడుతలవారిగా చెల్లిస్తుందని అన్నారు . నేత కార్మికులకు మంత్రి గా ఉండి శాశ్వత ఉపాధి కల్పించలేదు అన్నారు. నేత కార్మికు లకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం యరన్ డిపో ఏర్పాటు చేసిందన్నారు.గత ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు మీరు చేసిన అక్రమాలు బయట పెడతామని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు నేత కార్మికుల 24 మంది చనిపోయారు అప్పుడు ఎందుకు ఆత్మ హత్య చేసుకున్నారు.గత ప్రభు త్వంలో నేత కార్మికులు ఆత్మ హత్య చేసుకున్న కుటుంబాలను భయభ్రా ంతులకు గురిచేసి మృత దేహాలను గుట్టు చప్పుడు కాకుండా పోస్ట్ మార్టం చేసి పంపలేదా అన్నారు.కరెంటు 4 కేటగిరి నుండి 3 కేటగిరి నుండి మార్చి 50 సబ్సిడీ తో యూనిట్ కి 2 రూపాయల వచ్చేది 3 వ కేటగిరీకి మార్చి 7.50



రూపాయలు చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వం కదా అని అన్నారు.శవాలమీద చిల్లర రాజకీయం చేయడం మానుకోవాలని సూచించారు. కార్మిక, కర్షక, బడుగు బలహీనర్గాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పని చేస్తుందనీ అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ బ్లాక్మెయిల్ రాజకీయాలు మానుకోవలి హితవు పలికారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ నాయకులు ఆకునూరి బాలరాజు, వెంకటరమణ కాముని వనిత, సూర దేవరాజు నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్

**- పిల్లల పేరుమీద బ్యాంకులో డిపాజిట్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



ఇచ్చిన మాట ప్రకారం బీఆరెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చనిపోయిన దంపతుల పిల్లల పేరున బ్యాంకులో డిపాజిట్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికులు బైరి అమర్ స్రవంతి దంపతుల పిల్లలకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ఇచ్చిన మాట ప్రకారం 24 గంటల్లోపే 6 లక్షల రూపాయలను ఫిక్స్ డిపాజిట్లు గా పిల్లల పేర్లపై సోమవారం చేసారు. బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి బైరి అమర్ స్రవంతి దంపతుల ముగ్గురు పిల్లలకు 6 లక్షల రూపాయల విలువైన ఫిక్స్ డిపాజిట్ బాండ్లను అందించడం జరిగింది .. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు దిడ్డి మాధవి రాజు, ప్రముఖ సామాజిక ఉద్యమకారులు డాక్టర్ బైరి నరేష్ గారు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ , మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్ , పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి దిడ్డి రాజు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్మిక విభాగ అధ్యక్షులు వెంగళ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం, నష్ట పరిహారం చెల్లించాలి

**పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ, రామగుండం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



సాధించడం అభివృద్ధి... ప్రజలను వెదింవడం కాదు... నిర్మించడం అభివృద్ధి... కుల్చడం కాదని... పాలకులు అభివృద్ధి పెరిట చిరు వ్యాపారుల పొట్ట కోడుతున్నరని, చిరు వ్యాపారులకు న్యాయం జరిగేంతా వరకు పోరాటం చేస్తామని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ, రామగుండం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తలో చిరు వ్యాపారులు ప్రత్యామ్నాయం నష్టం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రామగుండం కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పేరిట ఇటీవల అధికారులు ఇష్టానుసారంగా కూల్చివేతలు చేపట్టారని, దీంతో వ్యాపారస్తులు రోడ్డున పడ్డారని ఆరోపించారు. వ్యాపారస్తులకు ఎలాంటి ప్రత్యామ్నాయ మార్గాలు చెప్పకుండా కూల్చి వేయడంతో దిక్కుతోచని స్థితిలో వ్యాపారస్తులు ఉన్నారని అన్నారు. వెంటనే చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కేసీఆర్ గారి పాలనలో రామగుండం కార్పోరేషన్ కు అధిక మెత్తంలో నిధులను కెటాయించి అభివృద్ధి పథంలో నడిపించారు. కె.టీ.ఆర్ గారు రామగుండం కార్పోరేషన్ కు 100 కోట్లు గిగినీదిని ద్వారా నిధులు మాంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధి కి కృషి చేశామని గుర్తు చేశారు. ఎన్టీపీసీ, మేడిపల్లి సెంటర్లో చిరువ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా వారి దుఖణాలు కుల్చి వారి జీవితాలను రోడ్డు మీదపడేశారు. గోదావరిఖని పట్టణంలో ఓల్డ్ అశోక్ టాకిస్, గాంధీ నగర్ హనుమాన్ నగర్ లో చిరువ్యాపారుల దుకణాలను కుల్చారు. గతంలో బడికెల రాజలింగం గారు చైర్మన్ గా ఉన్న సమయంలో చిరువ్యాపారులకు గాంధీ నగర్ ఏరియాలో నూతన దుకణాలను ఎర్పాటు చేశారని గుర్తు చేశారు. గోదావరిఖని లో చిరువ్యాపారులకు ఎలాంటి ప్రత్యామ్నాయ చూపకుండా దుకణాలను కుల్చడం దారుణం అన్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకోమన్నారు. అధికార పక్షం ప్రతిపక్షాల పై కేసులు పేడుతూ నోరునొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు. అహంకారపు పాలనను సాగిస్తున్న అధికార పార్టీ కి ప్రజలు బొందపెట్టేందుకు సిద్ధం కావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వందలాది కేసులు పెట్టినా బెదరకుండా కోట్లాడినామని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపి వారికి నష్ట పరిహారం చెల్లించానాకే దుకణాలు కుల్చాలని డిమాండ్ చేశారు. చిర వ్యాపారులకు అండగా బి.ఆర్.ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు. నిరసన దీక్షకు న్యూ ఇండియా పార్టీ నాయకులు జె.వి.రాజు, వెముల అశోక్ లు సంఘీబావం తెలిపారు. ఈ నిరసన దీక్ష లో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు మాజీ జడ్పీటీసీ అమల నారాయణ కార్పొరేటర్లు పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్ బాదే అంజలి కల్వచర్ల కృష్ణ వేణీ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ అయుత శివ కుమార్ జనగామ కవిత సరోజినీ మజీ వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మాజీ సర్పంచ్ లు ధరని రాజేష్ బండారి ప్రవీన్ పల్లె శ్రీనివాస్ ఆర్నపల్లి శ్రీనివాస్ మేకల పోశం కొలిపాక మధుకర్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, జె.వి.రాజు, తాళ్ల రాజయ్య, నారాయణదాసు మారుతి అచ్చే వేణు,నూతి తిరుపతి చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకు దేవరాజ్, బోడ్డుపల్లి శ్రీనివాస్, బోడ్డు రవీందర్ బోబ్బలి సతీష్, జక్కుల తిరుపతి, మేడి సదయ్య,సింహచలం రత్నాకర్,ముల్కల కోంరయ్య సట్టు శ్రీనివాస్ శేషగిరి, ముద్దసాని సంధ్యా రెడ్డి దొమ్మెటీ వాసు పిల్లి రమేష్ బుర్ర శంకర్ యాసర్ల తిమెతి సారయ్య నాయక్ అల్లం అయులయ్య బచ్చాల రాములు గుంపుల లక్ష్మి కిరన్ జీ ఆవునూరి కొడి రామకృష్ణ వెంకటేష్ కర్రీ ఓదేలు కుమార్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన ఆర్జీ వన్ జి.ఎం. ఏఐటియుసి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని బస్టాండ్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓసిపి 5 ఈ.పి.ఆపరేటర్ సుద్దాల రాంచందర్ పార్థీవ దేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సందర్శించి నివాళులు అర్పించిన ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, అడిషనల్ సి.ఎం.ఓ డాక్టర్ కిరణ్ రాజ్, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, వెల్ఫేర్ ఆఫీసర్, గుర్తింపు సంఘం ఏఐటీయుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, ప్రాజెక్టు కార్యదర్శి గుర్రం ప్రభుదాస్, బిఎంఎస్ నాయకులు యాదగిరి సత్తయ్య తో పాటు తదితరులు ఉన్నారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారు సానుభూతి వ్యక్తం చేశారు.

# ఎలిగేడు మండలంలో ఇంటింటి సమగ్ర సర్వే

**- పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్**

ప్రభాతవార్త ఎలిగేడు :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వే సోమవారం మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో1048 ఇళ్లను సర్వే నిర్వహించినట్లు ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా మత్స్యశాఖ అధికారి రమేష్ కుమార్ నాయుడు ఎలిగేడు నర్సాపూర్ లాల పల్లె గ్రామాల్లో పరిశీలించి పలు సూచనలు చేశారు సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు వీరి వెంట తహసిల్దార్ బషీరుద్దీన్ ఎనిమినేటర్స్ ప్రజలు పాల్గొన్నారు



# ఇంటింటి సర్వే లో అధికారులకు సహకరించాలి

**- స్పెషల్ ఆఫీసర్ మణిమాల**


కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :



తెలంగాణరాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వే లో అధికారులకు ప్రజల సహక రించాలని మండల స్పెషల్ ఆఫీసర్ మణి మాల ప్రజ లకు సూచించారు మం డల కేంద్రంలో సోమవారం, సమగ్ర సర్వేలో భాగంగా మండల కేంద్రంలోఇంటింటి కుటుంబ సర్వేలో ఆమె పాల్గొనిసమగ్ర ఇంటిం టి కుటుంబ సర్వే నిర్వహణ పక్కగా చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని, ఏ ఒక్క కుటుంబం కూడా మిస్ కావడానికి వీల్లేదని ఆమె అధికారులకు సూచించారు. అధికారులు అడిగిన వివరాలు క్షుణ్ణంగా తెలియజేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు స్థానిక తహసిల్దార్ వకీల్ ఎంపీడీవో రామ్మోహన చారి ఎంపీవో గోవర్ధన్ లు ఉన్నారు

# నూతన ఎస్ఓటూజిఎంకు సన్మానం

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఎస్ ఓటూజిఎంగా నూతనంగా బాధ్య తలు స్వీకరించిన రాముడును ఐఎన్టి యుసి వెస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సోమ వారం ఏరియా సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ, ఫిట్ కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కండేయ, సిహెచ్.కృష్ణ, సిహెచ్.ప్రసాద్, కొంగర రవీందర్, అవినాష్, ఆకుల రాజయ్య, శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, సురేష్, టి.నటరాజ్, ప్రవీణ్ రావు, అనంత రాములు, అఫ్జల్ పాషా, జగదీష్, అంజయ్య, రాజ్కుమార్, సందీప్, ప్రశాంత్, కోటేశ్వర రావు తదితరులున్నారు.

# ప్రజల అర్జీలు సత్వరమే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజల నుంచి ప్రజావాణిలో వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలు తెలియజేస్తూ సమర్పించిన దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో మొత్తం 35 దరఖాస్తులు రాగా, ఇందులో 16 రెవెన్యూ, 19 ఇతర దరఖాస్తులున్నాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు తదితరులున్నారు.

# సైబర్‌వ్యూ కంపెనీ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం

**మంథని - ప్రభాతవార్త:** మలేషియా తెలుగు అసోసియన్ దశాబ్ది వేడుకల్లో పాల్గొనటానికి వెళ్లిన ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సోమవారం మలేషియాలోని సైబర్టయా సిటీలో సైబర్ వ్యూ కంపెనీ ప్రతినిదులతో సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా సైబర్‌వ్యూ తెలంగాణలో ఏవిధంగా ఉపయోగ పడుతుంది అనే అంశంపైన క్షుణ్ణంగా చర్చించారు. అవసరమైతే తెలంగాణలో సైబర్ వ్యూ ను అమలు చేసేవిధంగా చూస్తామని అనా న్నరు. మంత్రి వెంట సైబర్ వ్యూ ప్రతినిధులు ఉన్నారు.



# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## బి.సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సోమవారం రోజున జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్ జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామాలలో పాటు చల్‌గల్ ఎఎంసి మార్కెటింగ్ సెంటర్‌ను పరిశీలించారు.ప్యాక్స్ ఐకెపి సెంటర్లో వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది.దాన్యానికి సంబందించిన తేమ ఏ విదంగా ఉందని పరిశీలించారు.అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు.సంబంధిత ఏఈవో ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని తెలుసుకున్నారు.దాన్యం కుప్పలు మ్యాచర్ వచ్చిన వెంటనే తూము వేసి రైసిమిల్‌కు తరలించాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని,తూము చేస్తున్న ధాన్యం బస్తాలను స్వయంగా పరిశీలించారు.తేమ వచ్చిన దాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు, సుధాన్, ఎమ్మార్వో డిఆర్డీవో, రఘువరుణ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అబుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాత వార్త:** దేశానికి స్వాతన్త్ర్య అందించడంలో కీలకపాత్ర పోషించి దూరదృష్టితో విద్యా వ్యవస్థలో సంస్కరణలు తెచ్చిన మహనీయుడు మోలానా అబుల్ కలాం ఆజాద్ అని,వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అబుల్ కలాం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర పమేలా సత్పతి , మేయర్ సునీల్ రావు,సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అబుల్ కలాం ఎప్పుడు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండేలా పోరాడారని తెలిపారు. తన జీవితాన్ని దేశానికి స్వాతంత్రం, విద్యాశాఖలో సంస్కరణలు తెచ్చేందుకు అంకితం చేశారన్నారు. రచయితగా, కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా అనేక సేవలందించారని చెప్పరు. వారి సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్నకు ఎంపిక చేసిందన్నారు.ప్రతి ఒక్కరూ వారిలాగా నిరంతరం నేర్చుకుంటూ సమాజాభివృద్ధికి పాటుపడాలన్నారు. మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ భారతరత్న కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేస్తూ ఆయన రూపొందించిన విద్యావిధానం దేశాభివృద్ధికి ఎంతో తోడ్పడిందని అన్నారు. సమైక్యతా వాది ఆజాద్ దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారని, మతసామరస్యాన్ని ఆచరించి చూపించారని కొనియాడారుసూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాలను భావితరాలకు చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అబుల్ కలాం అరబిక్, హిందీ, ఉర్దూ బెంగాలీ, ఇంగ్లీష్ , ఫ్రెంచ్ భాషల్లో ప్రావీణ్యం సంపాదించాడన్నారు.అంతకుముందు మైనారిటీల అభివృద్ధికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్,డీఆర్ఓ బీ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, డీవైఎస్ వో శ్రీనివాస్, మైనారిటీ అసోసియేషన్ ప్రతినిధులు, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.




విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, ఎడ్యుకేషన్, మున్సిపల్ కార్పొరేషన్, అంతర్గాం, రామగుండం, జ్యోతి నగర్ ఎన్టిపిసి, సింగరేణి ప్రతినిధి.

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364